
నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

గురువారం 21, నవంబర్ 2024 16 పేజీలు



# రైతులు పండించిన ధాన్యాన్ని చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం

**-జిల్లా కలెక్టర్ హనుమంతరావు**

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త : రైతులు పండించిన ధాన్యాన్ని చివరి గింజ వరకు కొనుగోలు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ హనుమంతరావు తెలిపారు. యాదగిరిగుట్ట మండలం లోని సైదాపురం గ్రామంలో ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం కలెక్టర్ ఆకస్మికంగా 2లో...



# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

16లో...



2 లో..

# ముమ్మరంగా విమాన గోపురం బంగారు తాపడం పనులు

- -మొదలైన అమర్చే ప్రక్రియ పనులు
- -ఫిబ్రవరి 20లోపు పూర్తి అయ్యేలా కసరత్తులు
- -సీఎం చేతులమీదుగా మహా కుంబాభిషేకంతో ప్రారంభించే దిశగా ఏర్పాట్లు
- -వివరాలు వెల్లడించిన ఈవో ఏ.భాస్కరరావు



యాదగిరిగుట్ట, ప్రభాతవార్త : యాదాద్రి భువనగిరి జిల్లాలోని యాదగిరిగుట్టలో గల శ్రీలక్ష్మీనరసింహాస్వామి వారి దివ్యక్షేత్రంలో దివ్యవిమాన గోపురంపై అమర్చే బంగారు తాపడం పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ఈ తరుణంలో బుధవారం అమర్చేందుకు సిద్ధమైన స్వర్ణ పలకాలను స్వామి వారి పాదాల చెంత ఉంచి జిల్లా కలెక్టర్ హనుమంతరావు, వైటీడీఏ అధ్యక్షుడు కిషన్‌రావు, దేవస్థాన కార్యనిర్వహణాధికారి (ఈవో) ఏ.భాస్కరరావు సమక్షంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు.

# సర్వేలో సేకరించిన డేటాను అత్యంత గోప్యంగా ఉంచాలి

కలెక్టర్ ఇలా త్రిపాఠి



16లో...

# సర్వేలో తప్పని..తిప్పలు

- అందుబాటులో ఉండని జనం
- వ్యవసాయ పనులకు వెళ్తున్న వైనం
- ప్రతి ఇంటికి రెండు మూడు సార్లు తిరుగుతున్న ఎన్యుమరేటర్లు
- గడువులోగా సర్వే పూర్తికి కసరత్తు



జిల్లాలో సమగ్ర కుటుంబ సర్వే ముమ్మరంగా కొనసాగుతుంది. అధికారులు నిరంతరము సర్వేను పర్యవేక్షిస్తున్నారు. మండల స్థాయిలో అధికారులు బృందాలుగా ఏర్పడి సర్వేను పరిశీలిస్తూ ఏన్యుమరేటర్లకు సూచనలు సలహాలు ఇస్తున్నారు. సూర్యాపేట జిల్లాలో 475 గ్రామాలు 23 మండలాలు ఉన్నాయి.3, 69,557 ఇళ్లను సర్వే చేయాలని అధికారులు నిర్ణయించారు. ఇప్పటి వరకు 75 మేరకు సర్వే పూర్తయి నట్లు పేర్కొన్నారు. ఈనెల 8న సర్వేను ప్రారంభించారు. ఇందుకుగాను 2,646 మంది ఏన్యుమరేటర్లను నియమించారు. 271 మంది సూపర్వైజర్ లను నియమించారు. ఏన్యుమరేటర్లు ఉదయం పూట విధులను నిర్వర్తించి మధ్యాహ్నం సర్వేకు వెళ్తున్నారు. ఈలోపు ఇళ్ల వద్ద ఎవరు ఉండని పరిస్థితి నెలకొంది.

ప్రభాతవార్త, సూర్యాపేట

ఉద్యోగులు విధుల నిర్వహణ నిమిత్తం ఆఫీసులకు వెళ్తున్నారు. వ్యవసాయదారులు వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యారు. ఒకవైపు వానాకాలం వ్యవసాయ పనుల్లో పలువురు రైతులు నిమగ్నం కాగా యాసంగి వ్యవసాయ పనులు ప్రారంభించే కార్యక్రమంలో మరికొందరు రైతులు ఉన్నారు. దీంతో ఇళ్ల వద్ద ఎవరు ఉండని పరిస్థితి నెలకొనడంతో ఒక్కొక్క ఇంటికి సర్వే చేసేవారు రెండు నుంచి మూడు పర్యాయాలు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. కేటాయించిన ఏ ఒక్క ఇల్లును కూడా వదిలిపెట్టకుండా

2 లో..

## సర్వేలో తప్పని తిప్పలు

**(మొదటి పేజీ తరువాయి..)**

సర్వే చేయాలని అధికారులు ఆదేశించడంతో రెండు మూడుసార్లు వెళ్లక తప్పడం లేదు. ఒక్కొక్క ఇంటి వద్ద 75 ప్రశ్నలతో కూడిన సమాధానాలను రాబట్టాల్సి ఉంది. ఎన్యుమరేటర్లకు అందజేసిన సర్వే పారాలలో సదరు ప్రశ్నలకు సమాధానాలను భర్తీ చేయాల్సి ఉంది. కొందరు సరైన సమాధానము చెప్పడం లేదు. ప్రస్తుతము పొందుతున్న సంక్షేమ పథకాలు రద్దు అవుతాయేమోనని ఆందోళనతో సమాధానాలను దాటవేస్తున్నారు. ఈ క్రమంలో ఎన్యుమరేటర్లు ఇబ్బందులు పడక తప్పడం లేదు. సర్వే నిర్వహణలో వారు పడుతున్న తిప్పలు అంతా ఇంతా కాదు. 75 ప్రశ్నలకు సమాధానాలు రాబట్టేందుకు ఒక్కొక్క ఇంటి వద్ద గంట సమయం తీసుకుంటుంది. మధ్యాహ్నం తర్వాత సర్వేకు వెళుతుండడంతో రోజుకు కేటాయించిన ఇళ్ల సర్వే చేపట్టాలంటే సమయం సరిపోవడం లేదు. కొందరు ఇళ్ల వద్ద లేకపోవడంతో తిరిగి మరల వెళ్లాల్సి వస్తుంది. సర్వేలో ఆసక్తికరమైన విషయాలు వెలుగు చూస్తున్నాయి. అడిగిన ప్రశ్నలకు పూర్తిస్థాయి సమాచారాన్ని ఇవ్వడం లేదు. పలు సందర్భాల్లో ఎన్యుమరేటర్లతో ఎందుకు వివరాలు చెప్పాలని ప్రశ్నిస్తున్న సంఘటనలు కూడా చోటు చేసుకుంటున్నాయి. 51 వ కాలంలో స్థిరాస్తుల వివరాలు చెప్పని పరిస్థితి. బ్యాంకు ఖాతాల నెంబర్లు కూడా కొందరు చెప్పడం లేదు. 52వ కాలములో టీవీ, రిఫ్రిజిరేటర్, ద్విచక్ర వాహనము, కారు, వాషింగ్ మిషన్ తదితర వివరాలను చెప్పేందుకు ముందుకు రావడం లేదు. కులము తెలిపే సందర్భంలో ఉప కులాలు చెప్పడం లేదని తెలుస్తుంది. ప్రజా పాలనలో ఎంతోమంది పలు పథకాల నిమిత్తం దరఖాస్తు చేసుకున్నారు. అందులో కొన్ని పథకాలు అందకపోవడంతో ప్రజలు అసంతృప్తితో ఉండి సరియైన సమాధానాలు చెప్పకుండా సర్వేకు సహకరించని పరిస్థితి నెలకొంది. ఈనెల 27 నాటికి సర్వే పూర్తి చేయాలి. ఇప్పటికే జిల్లాలో 75 సర్వే పూర్తికాగా ఈనెల 27 నాటికి నూరు శాతం సర్వే పూర్తిచేసేందుకు అధికారులు పరుగులు తీస్తున్నారు. ఎన్యుమరేటర్లు సర్వేలో పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ప్రభుత్వం నిర్ణయించిన గడువులోగా సర్వే పూర్తి అవుతుందా అనేది సందేహంగానే ఉంది. ఒకవేళ సర్వే పూర్తి కాకపోతే ప్రభుత్వము గడువును పెంచే అవకాశం లేకపోలేదు. కుటుంబ సమగ్ర సర్వే ఫలితంగా ప్రయోజనాలు కలుగుతాయని, బీసీల సంఖ్య తో పాటు కులాలవారీగా లెక్కలు తేలనున్నాయి. ప్రభుత్వ నిర్ణయం మంచిదే అయినప్పటికీ పలుచోట్ల సర్వేకు ప్రజలు సహకరించకపోవడంతో సర్వే లక్ష్యం దెబ్బ తినే అవకాశం కనిపిస్తుంది. జిల్లాస్థాయిలో అధికారులు మాత్రం తమదైన శైలిలో సర్వే విజయవంతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. మండల స్థాయిలో సూపర్వైజర్లు, అధికారులు ఎప్పటికప్పుడు గ్రామాల్లో పర్యటిస్తూ సర్వేను పరిశీలిస్తూ సూచనలు సలహాలు అందజేస్తూ సర్వే ముందుకు సాగేలా కృషి చేస్తున్నారు.

# వైన్ షాపుల్లో దొంగతనాలకు పాల్పడుతున్న అంతరాష్ట్ర దొంగ అరెస్టు

**-రూ.1,85,000 స్వాధీనం**

**- రిమాండ్‌కు తరలింపు**

**కొండమల్లేపల్లి, నవంబర్ 20 ప్రభాతవార్త:**

గుర్రంపోడు మండల కేంద్రంలో అక్టోబర్ 12వ తేదీన ఆదిత్య వైన్ షాపులో గుర్తు తెలియని దొంగలు వైన్‌షాప్ నుండి సుమారు రూ.10లక్షల నగదు దొంగిలించారని వైన్‌షాప్ యజమాని అయిన నరసింహారావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న గుర్రంపోడు పోలీసులు ఇట్టి కేసును చాలెంజ్‌గా తీసుకున్నారు. నల్లగొండ సీసీఎస్ పోలీసులు, కొండమల్లేపల్లి సీఐ దర్యాప్తులో భాగంగా సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా నిందితుడిని గుర్తించారు. బుధవారం నమ్మదగిన సమాచారం



మేరకు కొండమల్లేపల్లి సీఐ ధనుంజయ్య, గుర్రంపోడు ఎస్ఐ మధు వారి సిబ్బంది కానిస్టేబుల్ సత్యనారాయణ, కిరణ్ బాబు, దశరథలతో కలిసి నిందితుడైన బిస్తూ రమేష్‌ను కొండమల్లేపల్లి బస్టాండ్ ప్రాంగణంలో పట్టుకొని అతనిని విచారించగా అతను రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 20వైన్ షాపులలో దొంగతనాలకు పాల్పడినట్లు ఒప్పుకోవడంతో నిందితుడు అయిన బిస్తు రమేష్ వద్ద నుండి రూ.1,85,500 నగదు స్వాధీన పర్చుకున్నారు. నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఇట్టి కేసును జిల్లా ఎస్పీ, దేవరకొండ డీఎస్పీ పర్యవేక్షణలో నల్లగొండ జిల్లా సీసీఎస్ పోలీసులు ఇన్‌స్పెక్టర్ సోమ నర్సయ , వారి సిబ్బంది, కొండమల్లేపల్లి సీఐ ధనుంజయ, గుర్రంపోడు పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి నిదింతుడిని పట్టుకున్నారు. జిల్లా ఎస్పీ ఇట్టి కేసులో ప్రతిభ కనబర్చిన ప్రతి ఒక్కరిని అభినందించారు.

## ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాల ఆకస్మిక తనిఖీ చేసిన డీటీడీవో రాజ్‌కుమార్

**పెద్దవూర, నవంబరు 20 ప్రభాతవార్త:**



మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలను బుధవారం డీటీడీవో రాజ్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్టల్ పాఠశాలలో ఉపాధ్యాయుల, విద్యార్థుల రిజిస్టర్‌లను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. వంద రోజుల ప్రత్యేక ప్రణాళికను కచ్చితంగా అమలు చేయాలని విద్యార్థులు ఇష్టంతో చదివి అనుకున్న లక్ష్యం సాధించాలన్నారు. ఆయన వెంట పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలాజీ, వార్డెన్ కోట్యా, బాలకృష్ణ, ఉపాధ్యాయులు కృష్ణ, షబీర్, సంధ్య, షాహీన్, రామయ్య, సైదులు, శాంతి ఉన్నారు.

## రావుల ఎల్లయ్య మృతి బాధాకరం

**- నల్లగొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్**

**కొండమల్లేపల్లి, నవంబర్ 20 ప్రభాతవార్త:**

కొండమల్లేపల్లి మండలం వర్ధమానిగూడెం గ్రామానికి చెందిన రావుల ఎల్లయ్య మృతి బాధాకరమని నల్లగొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. బుధవారం వర్ధమానిగూడెం గ్రామంలో రావుల ఎల్లయ్య మృత దేహానికి



పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఎల్లయ్య కుటుంబ సభ్యులకు మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్లయ్య కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎల్లయ్య ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఆయన వెంట రమావత్ తులసీరాం, పిల్లి పరమేష్, నేనావత్ శంకర్ నాయక్, ఎటెల్లి రాంబాబు, వెంకన్న, అమర్‌సింగ్ పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణం ప్రారంభించిన మాజీ ఎంపీపీ రేఖాశ్రీధర్‌రెడ్డి

**కొండమల్లేపల్లి, నవంబర్ 20 ప్రభాతవార్త:**

కొండమల్లేపల్లి మండల కేంద్రంలో బుధవారం రోజు నూతన అన్నదాత ట్రేడర్స్ ఫర్టిలైజర్ అండ్ పెస్టిసైడ్స్ షాప్‌ను కొండ మల్లేపల్లి మండల మాజీ ఎంపీపీ దూదిపాల రేఖాశ్రీధర్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు ఉట్కూరి వేమన్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, మాజీ ఉపసర్పంచ్ గంధం సురేష్, మాజీ ఎంపీటీసీ శంకర్ నాయక్, యువజన కాంగ్రెస్ మండలాధ్యక్షులు మంగ్యానాయక్ ఉన్నారు.

## ముమ్మరంగా విమాన గోపురం బంగారు తాపడం పనులు

**(మొదటి పేజీ తరువాయి..)**

ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ ... బాధ్యతలు స్వీకరించిన మొదట్లో బంగారు తాపడం పనుల విషయమై ప్రభుత్వాన్ని విన్నవించడంతో సానుకూలంగా స్పందిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కృషితో ఆలయ విమాన గోపురం బంగారు తాపడం పనులు పూర్తి చేయాలని జీవో నెంబర్ 100 ద్వారా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. బంగారం తాపడం పనులు మిషన్ల ద్వారా తయారు చేయుటకు మేషర్స్ స్మార్ట్ క్రియేషన్స్ చెన్నై కంపెనీ వారికి బాధ్యతలు అప్పజెప్పినట్లు తెలిపారు. అదేవిధంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తన జన్మదినాన్ని పురస్కరించుకుని నవంబర్ 8న యాదగిరి లక్ష్మీనరసింహాస్వామి వారిని దర్శించుకున్నారని, ఈ సందర్భంగా గోపురానికి సంబంధించిన పనుల ప్రక్రియ నివేదికను పరిశీలించారని అన్నారు. అనంతరం పలు సూచనలను సైతం చేశారన్నారు. ఈ తరుణంలో పనులను ముమ్మరం చేయగా బుధవారం గోపురానికి అమర్చే స్వర్ణ పలకాలకు పూజలు చేయడం జరిగిందని అన్నారు. ఆధారపీఠం నుంచి స్థూపి వరకు, స్థూపి నుంచి చక్రం వరకు నిర్మాణం చేసి బంధనం చేయనున్నట్లు తెలిపారు. ఈ ప్రక్రియ మొత్తం ఫిబ్రవరి 20లోపు పూర్తి చేయాలని గుత్తేదారులను ఆదేశించినట్లు తెలిపారు. గుత్తేదారులు ఆదేశాలను స్వీకరించి ఎక్కువగా వర్కర్లను సైతం పనులను ముమ్మరం చేశారని అన్నారు. సుమారు 40 అడుగుల విమానగోపురంకు బంగారు తాపడం అమర్చే ప్రక్రియ పూర్తి కాగానే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతులమీదుగా మహాకుంభాభిషేకం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

## రైతులు పండించిన ధాన్యాన్ని చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం

**(మొదటి పేజీ తరువాయి..)**

తనిఖీ చేశారు. యాదగిరిగుట్ట మండలంలోని సైదాపురం గ్రామంలోని ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల వద్ద ఉన్న రైతులను ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. రైతులు తెచ్చిన ధాన్యాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఎట్టిపరిస్థితుల్లో కూడా ఏ ఒక్క రైతు నష్ట పోకుండా దళారులను ఆశ్రయించి తక్కువ ధరకు ధాన్యం కొనుగోలు చేయొద్దని , ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకొని మద్దతు ధర పొందాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించాలని అన్నారు. రైతులు తెచ్చిన ధాన్యం వివరాలు ఎప్పటికప్పుడు నమోదు చేసి రైతులకు సకాలంలో చెల్లింపులు అందేలా చూడాలని సంబంధిత అధికారులను సూచించారు.కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## చిన్నారులు పరిశుభ్రంగా ఉండేటట్లు చూడాలి

**- మండల విద్యాధికారి తరి రాము**

**పెద్దవూర, నవంబర్ 20 ప్రభాతవార్త:**



పెద్దవూర మండల కేంద్రంలోని మినీ గురుకులం బాలికల పాఠశాల చిన్నారులను పరిశుభ్రంగా ఉండేటట్లు చూడాలని విద్యాధికారి తరి రాము అన్నారు. బుధవారం ఒకటవ తరగతి విద్యార్థులకు ఉచిత ప్లేట్, గ్లాస్, బౌల్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులను ఉద్దేశించి ప్రభుత్వం అందించే సదుపాయాలను సద్వినియోగం చేసుకొని మంచిగా చదవాలన్నారు. ఉపాధ్యాయులు లెసన్ ప్లాన్ తయారు చేసుకుని విద్యార్థులకు బోధించాలన్నారు. పోషకమైన ఆహారాన్ని అందించి వారి పట్ల శ్రద్ధ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఇంద్రశీల రాణి, జ్యోతి, విమల, బుజ్జి, కుమారి, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

...ఎమ్మెల్సీ ఎంసి కోటిరెడ్డి



**తిరుమలగిరి(సాగర్),20నవంబర్,ప్రభాతవార్త:** రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని,నాణ్యమై వరిధాన్యాన్ని తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని ఎమ్మెల్సీ ఎంసి కోటిరెడ్డి అన్నారు. బుధవారం ఆయన మండలంలోని రాజవరం,బోయగూడెం గ్రామాలలో కొత్తపల్లి పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ రైతులు నాణ్యమై వడ్లను కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి గిట్టుబాటు ధరతోపాటు బోనస్ పొందాలని అన్నారు.రైతులు దళారిలను నమ్మి మోసపోవద్దని అన్నారు.రైస్ మిల్లర్లు ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరను అందజేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ రిక్కల మధుసూదన్‌రెడ్డి వైస్ చైర్మన్ గజ్జల శ్రీనివాస్‌రెడ్డి,సొసైటీ డైరెక్టర్‌లు సత్యం ,దేశ బాలునాయక్ ,మాజి బిఆర్ఎస్‌పార్టీ మండల అధ్యక్షుడు బివి రమణరాజు, ప్రధాన కార్యదర్శి నాగేండ్ల వెంకట్‌రెడ్డి,బోయగూడెం గ్రామ తాజా మాజి సర్పంచ్ నెమలి కృష్ణారెడ్డి,రాజవరం గ్రామ తాజా మాజీ సర్పంచ్ పోలెపల్లి అంజి, గరకనేట్ తండా తాజా మాజి సర్పంచ్ భిక్షనాయక్, జువ్విచెట్టు తండా తాజా మాసి సర్పంచ్ శంకర్‌నాయక్, మాజి సర్పంచులు వంగూరి కృష్ణ ప్రసాద్,లింగారెడ్డి,మాజి మార్కెట్ డైరెక్టర్ పల్లేటి భిక్షం,రైతుబంధు సమితి నాయకులు కూన్‌రెడ్డి లింగారెడ్డి, గ్రామపార్టీ అధ్యక్షులు తేనాలి సాయిరామ్‌రెడ్డి,బిఆర్ఎస్వీ నాయకులు చల్లా కోటేష్ యాదవ్, మాజి ఉప సర్పంచ్ సత్యంరెడ్డి, సీనియర్ నాయకులు దుర్గారెడ్డి, రాజవరం గ్రామ మాజి అధ్యక్షుడు పుల్లంరాజు,గ్రామపార్టీ అధ్యక్షుడు చింతకాయల నర్సింహ,మాజి నీటి సంఘం చైర్మన్ గురవయ్య, దేవోజి శ్రీను, శ్రీనివాస్, యువ నాయకులు వంగూరి శ్రీనివాస్,గడ్డమీది నాగార్జున, శ్రావణ యాదవ్, పొదిల మల్లయ్యయాదవ్, కమతం రవీందర్‌రెడ్డి, డీలర్ రాంరెడ్డి, బోయగూడెం,రాజవరం గ్రామాల రైతులు, నాయకులు, అధికారులు ,తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## విద్యుత్ షాక్‌తో వృద్ధురాలు మృతి

*కేతేపల్లి, నవంబర్ 20, ప్రభాతవార్త:*

నల్లగొండ జిల్లా కేతేపల్లి మండల ఇనుపాముల గ్రామంలో విద్యుత్ షాక్ కొట్టి మాచర్ల లింగమ్మ (65) సంవత్సరాల వృద్ధురాలు మృతిచెందారు. తన స్వగ్రామంలో ఉన్న నల్లా అండర్ గూనల ట్యాంక్ వద్ద చిన్న మోటార్ పెట్టుకొని నీళ్ళు పట్టుకొని తన బట్టలు పిండుకుందామని మోటార్ పెట్టడానికి వెళ్ళిన ఆమెకు షాట్ సర్క్యూట్ అయ్యి ప్రాణాలు కోల్పోయారు. ఈ విషయాన్ని స్థానిక కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ లీడర్లు శాసన సభ్యులు వేముల వీరేశం దృష్టికి తీసుకెళ్ళగా వెంటనే స్పందించి పోస్టుమార్టం నిమిత్తం నకిరేకల్ హాస్పిటల్ మృతదేహంతో కుటుంబ సభ్యులు బంధుమిత్రులు ఉండగా అక్కడకు చేరుకొని డాక్టర్లతో మాట్లాడి త్వరగా పోస్టుమార్టం చేయాలని తెలిపారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి వారికి అండగా ఉంటానని తెలిపి ఆర్థిక సహాయం అందజేశారు.

## శ్రీ స్వయంభు సోమేశ్వర స్వామిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే

*హాలియా, ప్రభాతవార్త, నవంబర్ 20:*



అనుముల మండలం పేరూరు గ్రామంలోని శ్రీ స్వయంభు సోమేశ్వర స్వామిని నాగార్జునసాగర్ మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్ దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భం గా ఆలయ కమిటీ నిర్వాహకులు నోముల భగత్ ను లువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దేవాలయం చైర్మన్ రిక్కల కొండా రెడ్డి,దేవాలయం మాజీ చైర్మన్ రాయనబోయినా రామలింగయ్య ,యడవెల్లి నాగరాజు, గ్రామ శాఖ అధ్యక్షులు గోపెన బోయినా పుల్లయ్య,సాంబయ్య, మన్మది శంకర్,పసుల శేఖర్, నిరంజన్, గోపెన బోయినా శ్రీను, మహేష్, రాయన బోయినా శ్రీనయ్య, రాంబాబు, శ్రీను, వెంకటయ్య, పసుల హరి, శోభన్ బాబు, కిష్టయ్య మరియు నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్

*హాలియా, ప్రభాతవార్త, నవంబర్ 20:*



హాలియా మున్సిపాలిటీ కో ఆప్షన్ మెంబర్ చెన్నుపాటి డొమినిక్ కుమారుడు సుశ్రుత్ అర్చన వివాహ రిసెప్షన్ వేడుకను హాలియా లక్ష్మీ నరసింహ గార్డెన్స్ లో నిర్వహించగా నూతన వధూవరులను నాగార్జునసాగర్ మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్, రాష్ట్ర మాజీ ఆప్కాబ్ చైర్మన్ యడవెల్లి విజేందర్ రెడ్డిలు పాల్గొని ఆశీర్వదించారు ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు,మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నల్గొండ సుధాకర్, మాజీ ఎంపిటిసి ఉర్లగొండ వెంకటయ్య, కో ఆప్షన్ మెంబర్ చాపల సైదులు, మాజీ మార్కెట్ డైరెక్టర్ సురభి రాంబాబు, మాజీ దేవస్థానం చైర్మన్ రామలింగయ్య,మాజీ సర్పంచ్ యడవెల్లి నాగరాజు,కొండేటి అశోక్,భాస్కర్,లింగాల అజయ్,వంశీ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతంగా ముగిసిన ఉమ్మడి నల్లగొండ జిల్లా నెట్ బాల్ సెలక్షన్స్

*ప్రభాతవార్త నాగార్జునసాగర్ నవంబర్ 20*



నాగార్జునసాగర్ హిల్ కాలనీలోని సెయింట్ జోసెఫ్ హైస్కూల్ నందు నల్లగొండ జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు నిర్వహించిన ఉమ్మడి నల్గొండ జిల్లాస్థాయి అండర్ 14 ,అండర్ 17 నెట్ బాల్ సెలక్షన్స్ విజయవంతంగా ముగిశాయి, నెట్ బాల్ సెలక్షన్స్ కు నల్లగొండ జిల్లా ఎస్ జి ఎఫ్ సెక్రటరీ విమల, మిర్యాలగూడ డివిజన్ సెక్రెటరీ వెంకట్రామిరెడ్డి, సెయింట్ జోసెఫ్ హై స్కూల్ హెచ్ఎం సిస్టర్ లలిత ముఖ్య అతిథులుగా హాజరు అయ్యి సెలక్షన్స్ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు, నల్లగొండ జిల్లా స్థాయి నెట్ బాల్ సెలక్షన్స్ కు వివిధ పాఠశాలల నుంచి 150 మంది క్రీడాకారులు హాజరవ్వగా అండర్ 14 విభాగంలో 12 మంది బాలురు 12 మంది బాలికలు , అండర్ 17 విభాగంలో 12 మంది బాలురు 12 మంది బాలికలు జిల్లా స్థాయికి ఎంపికయ్యారని ఎంపికైన క్రీడాకారులు ఈనెల 23 ,24 ,25 తేదీలలో మహబూబాబాద్ జిల్లాలోని కేసముద్రంలో జరిగే రాష్ట్రస్థాయి నెట్ బాల్ పోటీలకు వెళ్ళనున్నారని నల్గొండ జిల్లా నెట్ బాల్ అసోసియేషన్ సెక్రటరీ కిరణ్ కుమార్ తెలిపారు, ఈ కార్యక్రమంలో సెయింట్ జోసెఫ్ స్కూల్ సిస్టర్ క్లారా, పిఈటి కిరణ్ కుమార్ వివిధ పాఠశాలల పిఈటిలు విద్యార్థులు పాల్గొన్నారు.

## మాదిగల ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయాలి

*నిడమానూరు నవంబర్20 ప్రభాతవార్త*

నిడమనూరు మండలంలో ఎమ్మార్పీఎస్ నాయకులు బొజ్జ పుల్లయ్య ఈనెల 23 వ తారీఖున ఎన్జీ కాలేజీ నల్లగొండ లో జరుగు మాదిగల సమ్మేళనం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. బుధవారం నిడమనూరు లో మాదిగలు సమావేశం నిర్వహించడం జరిగింది. టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సలహా మేరకు పార్టీలకతీతంగా మాదిగలందరూ ఏ బి సి డి వర్గీకరణ కోసం మేధావులు కళాకారులు అందరూ పాల్గొనాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీనియర్ నాయకులు చింతపాటి చిన్న శ్రీరాములు మాచర్ల సైదులు బకరం శ్రీను, వస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలే రవి, చిత్రం మల్లయ్య ఆలంపల్లి మైసయ్య మోసాల శ్రీను చిన్న బొజ్జ, మాసారం వెంకన్న వెంకి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



## గిరిజనుల కనీస సౌకర్యాల కల్పనే లక్ష్యం

*తిరుమలగిరి(సాగర్),20నవంబర్,ప్రభాతవార్త:*



ప్రధానమంత్రి ధర్తి ఆబ జన జాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాస్ పథకం గిరిజన సంక్షేమ సంకల్పంనుండి సత్వర ఆచరణదిశగా సరైన వసుతులు లేని నివాస ప్రాంతాల్లోని గిరిజనులకు అన్ని సౌకర్యాలు కల్పించడమే ఈ పథకం లక్ష్యం అని ఎస్‌టి కార్పోరేషన్ ఈడి రాజ్‌కుమార్ తెలిపారు.బుధవారం ఈ పథకంపై పాత చింతలపాలెం,పాత నెల్లికల్ గ్రామాలలో గ్రామ సభ ఏర్పాటు నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్‌కుమార్ మాట్లాడుతూ ఈ ప్రోగ్రాం ద్వారా గిరిజనులకు రహదారులు,నీళ్ల,ఆరోగ్యం,టెలికం,విద్యుత్,గృహ నిర్మాణం వంటి కనీస సౌకర్యాలు కల్పించడానికి వ్యయం అంచనా వేయడం జరిగిందని, దేశవ్యాప్తంగా ఉన్న 30 రాష్ట్రాలు,కేంద్రపాలిత ప్రాంతాల్లోని 63,843 గ్రామాలలో నివసిస్తున్నటువంటి 5.338 కోట్ల మందికి పైగా గిరిజనులకు కనీస వసతుల కల్పనకొరకు ఈ పథకం ప్రధాన ఉద్దేశమని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపిడివో మల్లీశ్వరి, ఎంపివో భిక్షంరాజు, ఎంఈవో కొనమంచిలి శ్రీనివాస్,ఆశవర్కర్లు,అంగన్వాడీలు,స్థానికులు ,తదితరులు పాల్గొన్నారు.

## నైపుణ్యాలు యువతకు అత్యుత్తమ అవకాశాలు



**నార్కట్‌పల్లి, నవంబర్ 20 ప్రభాతవార్త** నైపుణ్యాలు, సామాజిక అంశాల సునిశిత పరిశీలన, స్పృహ కలిగి సవాళ్ళను సావకాశాలుగా స్వీకరించే యువతకు విశ్వవ్యాప్తంగా అత్యుత్తమ అవకాశాలు ఎదురుచూస్తున్నాయని మహాత్మాగాంధి విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య అల్తాఫ్ హుస్సేన్ అన్నారు.బుధవారం ఎంజియు ప్లేస్మెంట్ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్లేస్మెంట్ డ్రైవ్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు.ఆర్ట్స్ బ్లాక్ వేదికగా నిర్మాన్, హైద్రాబాద్ సంస్థ సహకారంతో తలపెట్టిన కార్యక్రమానికి 600 మంది అభ్యర్థులు హాజరుకాగా 250 మందికి ఉద్యోగం రానున్నట్లు ప్లేస్మెంట్ సెల్ డైరెక్టర్ డా.వై.ప్రశాంతి తెలిపారు.అన్ని గ్రూపులకు సంబంధించి పది, ఇంటర్, డిగ్రీ,పిజి, బిటెక్, ఎంటెక్, ఫార్మా విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో మొత్తం 31 ఐటి, నాన్ ఐటి సంస్థలు, బ్యాంకింగ్, ఫార్మసి కంపెనీలు పాల్గొన్నాయని తెలిపారు.ఎంజియు ఆధ్వర్యంలో నిర్వహించే ఇటువంటి అవకాశాలను యువత సద్వినియోగ పరుచుకోవాలని ఆమె సూచించారు.కార్యక్రమంలో సందీప్,ప్లేస్మెంట్ డైరెక్టర్ హిమబిందు, చందర్, కాగ్నిజెంట్ టెక్ ,మహింద్రా, విప్రో, ఇన్ఫోసిస్, రేడియంట్,హెటిరోడ్రగ్స్ ప్రైవేట్ లిమిటెడ్ తదితర సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాల నిర్మూలనలో యువత భాగస్వామ్యం కావాలి

**నడిగూడెం, నవంబర్ 20, ప్రభాతవార్త**

డ్రగ్స్ గంజాయి తదితర మత్తుపదార్థలకు యువత అలవాటు పడి తమ జీవితాలను బలి చేసుకోవద్దని నడి గూడెం ఎస్ఐ అజయ్ కుమార్ సూచించారు. జిల్లాఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు.. డ్రగ్స్ నిర్మూలన అవగాహన కార్యక్రమం కర్విరాల మోడల్ స్కూల్ లో బుధవారం నిర్వహించారు. మత్తు పదార్థాల నిర్మూలనలో యువత భాగస్వామి కావాలని కోరారు. విద్యార్థులందరూ కూడా డ్రగ్స్, గంజాయి తదితర ఆరోగ్యానికి హానికరమైన పదార్థాల గురించి తెలుసుకొని వాటికి దూరంగా ఉండాలని కోరారు. చదువుకున్న విద్యార్థులు అందరూ తాము డ్రగ్స్ కు దూరంగా ఉండటమే కాకుండా సమాజంలోని తమ కుటుంబంలోని మిగతా వారందరిని, స్నేహితులను కూడా మత్తు పదార్థాలకు దూరంగా ఉండేలా కృషి చేయాలని ఆకాంక్షించారు.ప్రతి కళాశాలలో, హై స్కూల్ లో యాంటీ డ్రగ్స్ కమిటీలు ఏర్పాటు చేస్తున్నాం డ్రగ్స్ గురించిన సమాచారం తెలిసి



నడయల్ 100 కు కాల్ చేయండి. సైబర్ క్రైమ్ పిర్యాదులుకూ 1930 కు కాల్ చేయండి.ఇంకా ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ . కళాశాల లెక్చరర్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఐ ఎ ఎల్ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి

**కోదాడ నవంబర్ 20 ప్రభాతవార్త:**



వరంగల్ జిల్లా కేంద్రంలో ఈనెల 30, డిసెంబర్ 1వ తేదీ లలో జరిగే ఇండియన్ లాయర్స్ అసోసియేషన్ 2 వ రాష్ట్ర మహాసభలలో కోదాడ నుండి అధిక సంఖ్యలో లాయర్లు పాల్గొని విజయవంతం చేయాలని కోదాడ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్ ఆర్ కే మూర్తి, ఐ ఎ ఎల్ జిల్లా ఉపాధ్యక్షుడు గట్ల నరసింహారావు లు కోరారు. బుధవారం స్థానిక కోర్టు ఆవరణలో వారు రాష్ట్ర మహాసభల పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో లాయర్ల సంక్షేమం, వారి హక్కుల పరిరక్షణ కోసం ఐ ఎ ఎల్ కృషి చేస్తున్నదని తెలిపారు. న్యాయవాద వృత్తిలో ఎదురవుతున్న సవాళ్లు, లాయర్ల పై జరుగుతున్న దాడులు, వాటి నివారణకు తీసుకోవాల్సిన చర్యలు, నూతన చట్టాల పై రాష్ట్ర మహాసభల్లో చర్చించి తీర్మానాలు రూపొందించనున్నట్లు తెలిపారు. ఈ మహాసభల్లో కోదాడ బార్ అసోసియేషన్ నుండి అధిక సంఖ్యలో న్యాయవాదులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో న్యాయవాదులు ఎలక సుధాకర్ రెడ్డి, కాకర్ల వెంకటేశ్వర రావు, పాలేటి నాగేశ్వర రావు, ఉసిరికాయల రవికుమార్, దొడ్డ శ్రీధర్, గోవర్ధన్, కోదూరు వెంకటేశ్వర రావు, తాటి మురళీ, సెగ్గెమ్ వెంకటాచలం, ఆవుల మల్లికార్జున రావు, పెద్దబ్బాయి, సామా నవీన్, కానుగ మురళీ, సుల్తాన్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావుకు ఘన సన్మానం

**మునగాల నవంబర్ 20 ప్రభాతవార్త**

మండల కేంద్రంలో స్థానిక శాఖ గ్రంధాలయంలో ఆధ్వర్యంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు ను బుదవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ తాను పార్టీకి చేసిన సేవలకు గాను గుర్తించి మంత్రి ఉత్తమ్,ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిలు తనకు జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. మునగాల గ్రంధాలయ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా తన వంతు కృషి చేస్తానని తెలిపారు. గ్రంధాల అభివృద్ధికి ప్రతి ఒక్కరి సహకారం అందించినట్లయితే గ్రంథాలయాలను అభివృద్ధి పరచుకోవచ్చు అన్నారు. విద్యార్థులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి డి లలితాదేవి.



మండల పార్టీ అధ్యక్షుడు కొప్పుల జైపల్ రెడ్డి. సొసైటీ చైర్మన్లు. కందిబండ సత్యనారాయణ తొగరు సీతారాములు. మాజీ సర్పంచ్ చింతకాయల ఉపేందర్. ఓరుగంటి .రవి అర్వపల్లి శంకర్. ఉప్పల యుగంధర్ రెడ్డి. ఉప్పుల జానకి రెడ్డి.చిలంచల ప్రభాకర్. గన్న నరసింహారావు ఎల్వి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు .

## ఘనంగా ఎర్నేని జన్మదిన వేడుకలు

**కోదాడ నవంబర్ 20 ప్రభాతవార్త :**

కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు జన్మదిన వేడుకలను ఎర్నేని యువసేన ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఎర్నేని టవర్స్ వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ హోదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు ఎర్నేని అభిమానులు బాణాసంచా కాల్చి కేక్ కట్ చేసి మిఠాయిలు తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు.తమ అభిమాన నాయకుడు ఎర్నేని ఇటువంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకొని రాజకీయాల్లో ఉన్నతమైన పదవులు అందుకొని పేదలకు వారు మరింత కాలం సేవలు అందించాలని ఆకాంక్షించారు.అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఎర్నేని కుసుమ, బాబు దంపతులు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి,వరప్రసాద్ రెడ్డి,వంటి పులి వెంకటేష్,రావెళ్ల కృష్ణారావు, వేమూరి విద్యాసాగర్,గరినే శ్రీధర్, డేగ శ్రీధర్,కోటిరెడ్డి, అల్తాఫ్ హుస్సేన్, భాష బోయిన భాస్కర్, లైటింగ్ ప్రసాద్,నలజాల శ్రీనివాసరావు, సాదినేని అప్పారావు, బాగ్దాద్,షమీ, తదితరులు పాల్గొన్నారు.



## మాలధారణ స్వాములకు అన్నదాన వితరణ

**చిలుకూరు, నవంబర్ 20, ప్రభాతవార్త :**



మండలకేంద్రంలోని కొత్త చిలుకూరు పీఠం మాలదారణ దరించిన స్వాములకు మరియు శివ స్వాములకు శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో బుదవారం కోదాడ పట్టణానికి చెందిన స్రవంతి (డ్రెస్ మెటిరియల్) అన్న ప్రసాదవితరణ చేశారు. ముందుగా దేవాలయంలో అర్చకులుచే ఆంజనేయ స్వామికి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాదారపు కోండల్ గురుస్వామి, బత్తిని సోమయ్య గురుస్వామి, ముక్క లక్ష్మీనారాయణ గురుస్వామి, కాంపాటి రంజీత్ స్వామి, గుండు వీరబాబు స్వామి, ముర్తాల వెంకట్‌రెడ్డి స్వామి, ముక్కా యల్లయ్యస్వామి, యరగాని రాంబాబు స్వామి, వీరస్వామి స్వామి, శ్రీను స్వామి తదితరులున్నారు.

# కోదాడ




## నేడు విద్యుత్ సరఫరా లో అంతరాయం

**నడిగూడెం, నవంబర్ 20, ప్రభాతవార్త**

మండలంలోని సిరిపురం, నడిగూడెం విద్యుత్తు సబ్ స్టేషన్ల పరిధిలో నేడు విద్యుత్ సరఫరాలో జరిగే అంతరాయానికి ప్రజలు సహకరించాలని ట్రాన్స్కో సైదయ్య తెలిపారు. కరివిరాల సబ్ స్టేషన్ పరిధిలో 11 కెవి విద్యుత్తు లైనులకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా నడిగూడెం సబ్ స్టేషన్ పరిధిలో 11 కెవి లైన్లకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించనున్నందున నేడు ఉదయం 7 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫర నిలిపివేయ నున్నందున సహకరించాలని ఏఈ కోరారు.

## కొనసాగుతున్న సిసి రోడ్డు నిర్మాణ పనులు

**నడిగూడెం, నవంబర్ 20, ప్రభాతవార్త.**

మండల కేంద్రమైన నడిగూడెం ప్రధాన రహదారి నుండి కస్తూరిబా గాంధీ బాలికల విద్యా ల్నయ వరకు సిసి రోడ్డు నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. పది నెలల క్రితం రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించారు. వరుస ఎన్నికలతో రోడ్డు నిర్మాణంలో జాప్యం జరిగింది . బుధవారం రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించారు. దీంతో రాకపోకలకు ఇబ్బంది తొలగనుంది.

## కొనసాగుతున్న ఇంటింటి సర్వే

**నడిగూడెం, నవంబర్ 20, ప్రభాతవార్త**

మండలంలో కుటుంబ సర్వేలో భాగంగా ఇంటింటి సర్వే కొనసాగుతోంది. ఈనెల 8న సర్వే ప్రారంభమైంది. ఎన్యుమరేటర్లకు కేటాయించిన ఇళ్లను సర్వే చేస్తున్నారు. 75 ప్రశ్నలకు సమాచారాన్ని సేకరిస్తున్నారు. తాసిల్దార్ సరిత , ఎంపీడీవో సయ్యద్ ఇమామ్ అధికారులు సర్వేను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. ఎలాంటి తప్పులు చోటు చేసుకోకుండా సర్వే నిర్వహించాలని సూచిస్తున్నారు. సర్వే చేసే సిబ్బంది అధికారుల సూచనల మేరకు తమ వంతు సర్వే కొనసాగిస్తున్నారు. వ్యవసాయ పనుల కారణంగా కొందరు ఇండ్ల వద్ద ఉండకపోవడంతో రెండు మూడుసార్లు సర్వే నిమిత్తం వెళ్లాల్సి వస్తుంది.

## నేడు చెకుముకి టాలెంట్ టెస్ట్

**చిలుకూరు, నవంబర్ 20, ప్రభాతవార్త**

మండలకేంద్రంలోని ఎం,ఆర్,సి కార్యాలయంలో నేడు మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్‌ను నిర్వహిస్తున్నట్లు నిర్వహకులు బుదవారం విలేకర్లకు తెలిపారు. జన విజ్ఞాన వేదిక ఆద్వర్యంలో నిర్వహించే మండల స్థాయిచెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్, ప్రశ్నాపత్రం ఆవిష్కరణ మరియు పరిక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం బహుమతి ప్రధానోత్సవం ఉంటుందని తెలిపారు.

## మాదిగల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి



**హాలియా ప్రభాతవార్త నవంబర్ 20:** ఈనెల 23న నల్లగొండ జిల్లా కేంద్రం లో నిర్వహించే మాదిగల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయ వంతం చేయాలి పీసీసీ కార్యదర్శి కొండేటి మల్లయ్య పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో నకిరేకంటి సైదులు మాదిగ సమన్వయకర్తగా నిర్వహించిన అనుముల మండలం మాదిగల సన్నాహక సమావేశ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాదిగల ఆత్మీయ సమ్మేళనానికి నియోజకవర్గం నుండి అధిక సంఖ్యలో మాదిగ ఉద్యోగులు, మేధావులు, మహిళలు,యువకులు, విద్యార్థులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎం ఈ ఎఫ్ రాష్ట్ర నాయకులు చిన్న శ్రీరాములు మాదిగ,ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మాచర్ల సైదులుమాదిగ,ఎడవల్లి సోమశేఖర్, బందిలి పెద్ద సైదులు, బూడిద విజయ్, తక్కలపల్లి సైదులు, ఊర వెంకటయ్య,గార్లపాటి శేఖర్, ఇరిగి రామయ్య, పేర్ల బాలు,ముదిగొండ వెంకటేశ్వర్లు,కొండ కొండలు,నకిరేకంటి లక్ష్మయ్య, బొంగరాల యేసు రాజు,శేఖర్,నాగేష్, కొండల్, మాజీ ప్రజాప్రతినిధులు, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇండియా ఇంటర్నేషనల్ సైన్స్ ఫెస్టివల్ 2024 ఆలేరు హై స్కూల్ సైన్స్ ఉపాధ్యాయుడు రెడ్డిపల్లి సైదులు ఎంపిక



**ఆలేరు, నవంబర్ 20, ప్రభాతవార్త** ఇండియా ఇంటర్నేషనల్ సైన్స్ ఫెస్టివల్,(ఐఐఎస్ఎఫ్) 2024,కు ఆలేరు ఉన్నత పాఠశాల జీవశాస్త్ర ఉపాధ్యా యుడు రెడ్డిపల్లి సైదులు ఎంపికయ్యారు. నవంబర్ 30 నుండి డిసెంబర్ 3 వరకు అస్సాం రాష్ట్రంలోని గుహటి ఐఐటీలో జరగనున్న భారత విజ్ఞాన శాస్త్ర సాంకేతి శాస్త్ర సాంకేతికత మంత్రిత్వ శాఖ, భూ విజ్ఞాన శాఖ మంత్రిత్వ శాఖ,విజ్ఞాన భారతి ఆధ్వర్యంలో జరగనుంది. విజ్ఞాన శాస్త్రం అందరికోసం, ఆరోగ్యవంతమైన, అభివృద్ధి తో కూడిన విజ్ఞాన శాస్త్రం అర్థవంతమైన జీవితాన్ని గడపడం కోసమే. ఈ కార్యక్రమం భారతదేశము లో ఉన్న మేధావులైన శాస్త్రవేత్తలు, విజ్ఞాన శాస్త్రంలో మేధావులు, విజ్ఞాన శాస్త్ర ఉపాధ్యా యులు, పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని విజ్ఞాన శాస్త్ర అనుభవాలను పంచుకొని దేశ నలుమూలల విజ్ఞాన శాస్త్రాన్ని పంచడం కోసం ఏర్పాటు చేసిన ఈ పండగ లో పాల్గొనేందుకు యాదాద్రి భువనగిరి జిల్లా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆలేరులో జీవశాస్త్ర ఉపాధ్యాయులు గా పని చేయుచున్న రెడ్డిపల్లి సైదులు కి ఆహ్వానం అందింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐఐఎస్ఎఫ్ 2024 నుండి ఆహ్వానం రావడం చాలా సంతోషకరం. పాల్గొన్న తర్వాత అను భవాలను పాఠశాల ఉపాధ్యాయులు ఉపాధ్యాయులతో పంచుకుంటానని ఈ సందర్భంగా తెలియజేశారు.పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డి .మంజుల,ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులందరూ అభినందనలు తెలియజేశారు.

## శివాంజనేయ స్వామి ఆలయంలో మాల ధార

**కట్టంగూర్, నవంబర్ 20, ప్రభాతవార్త**



శివాంజనేయ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం శివాంజనేయ, లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో అయ్యప్ప స్వాముల మాల ధారణ, అన్నదాన కార్యక్రమాన్ని ఆలయ పూజారి నర్సింగోజు బాబు స్వామి బుధవారం ప్రారంభించారు. శ్రీకృష్ణ నగర్ కాలువ కట్ట దేవాలయంలో నవంబర్ 21 నుండి జనవరి 10వ తారీకు 2025 వరకు ప్రతిరోజు మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాలకు అయ్యప్ప స్వాములకు ఆంజనేయ స్వాములకు శివ స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించబడునని, కావున అయ్యప్ప స్వాములు మరియు శివ స్వాములు ఆంజనేయ స్వాములు మాల ధారణ నియమాలు పాటించాలన్నారు. స్వామివారి కి ఇరుముడి తోటి స్వామివారిని దర్శించి ఆర్థిక సమస్యలు వారి ఆరోగ్య సమస్యలు ఆర్థిక సమస్యలు తీర్చుకొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని ఆలయ పూజారి కోరారు. మాల ధారణ చేసిన స్వాములు పోలబోయిన సైదులు, చిర్రబోయిన మల్లేష్ , నిమ్మల లింగయ్య, చిర్రబోయిన ఆదిత్యా, అయ్యప్ప స్వామి దీక్ష తీసుకున్నారు.

## చేప పిల్లల పంపిణీ

**డిండి, నవంబర్ 20 ప్రభాతవార్త** డిండి మండలం తవకలాపూర్ గ్రామంలో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ సహకారంతో ఎమ్మెల్యే ఆదేశానుసారం ముత్తినేని బావి చెరువులో చేప పిల్లలను వేసిన డిండి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నల్లవెల్లి రాజేష్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్స్యకారులు ఈ అవకాశాన్ని సద్వి నియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో తవకలాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ అలివేలు వెంకటయ్య మంది రాజ్, గ్రామ అధ్యక్షులు చెనమోని సత్యం, చెనమోని ఆంజ నేయులు, లస్కర్ శంకర్, రామస్వామి, మదనమోని శ్రీను,గోడిషర్ల శ్రీను,బక్కయ్య, సురేష్,అంజి,అర్జున్ పాల్గొన్నారు



## సిపిఎం మండల కార్యదర్శిగా పెంజర్ల సైదులు

**కట్టంగూర్,నవంబర్ 20, ప్రభాతవార్త**



సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గా 3వసారి ఏకగ్రీవంగా ఎన్నిక సిపిఎం పార్టీ కట్టంగూరు 8వ మండల మహాసభ ఇస్మాయిల్ పల్లి గ్రామం లో జరిగింది. పార్టీ 8 వ మండల మహాసభలో మండల కార్యదర్శి గా 3వ సారి పెంజర్ల సైదులు ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మండల కమిటీ సభ్యులు గా 19 మందిని ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సైదులు మాట్లా డుతూ పార్టీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కారం కై,,, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాల పై ఎప్పటికప్పుడు ప్రజలను ఉద్యమా ల వైపు మళ్లిస్తూ ధరణి సమస్యల పై, ఇండ్లు, ఇండ్ల స్థలాల కోసం రేషన్ కార్డు ల కోసం పోరాటలు చేస్తూ ప్రజలను ప్రజా ఉద్యమాల వైపు మళ్లిస్తూ మండలం లో పార్టీ నీ బలోపేతం చేస్తామని సమావేశం తీర్మానం చేయడం జరిగింది.

## అక్రమ నిర్బంధాలు హేయమైన చర్య

..ఎల్‌హెచ్‌పిఎస్

**తిరుమలగిరి(సాగర్),20నవంబర్,ప్రభాతవార్త:**



లగచర్ల ఫార్మా బాధితులకు అండగా నిలబడి పోరాటం చేస్తే పోలీసులు అక్రమ నిర్బంధాలు చేయడం హేమైన చర్య అని లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షుడు ధరావత్ హరినాయక్ అన్నారు. బుధవారం ఎల్‌హెచ్‌పిఎస్ జిల్లా,మండల నాయకులను పోలీసులు అక్రమంగా ముందస్తు అరెస్టు చేశారు.ఈ సందర్భంగా హరినాయక్ మాట్లాడుతూ ఫార్మా బాధితులకు అండగా నిలబడిన వారిని పోలీసులు అక్రమ అరెస్టులు చేసి ఉద్యమాన్ని ఆపలేరని ,దీనిని ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు.ఫార్మాకంపెనీ నిర్మాణం కారణంగా కాలుష్యంతో అక్కడి ప్రజల జీవితాలు అగమవుతాయని అన్నారు.సిఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఎస్సీ ,ఎస్టీ మహిళలపై చేస్తున్న దమనకాండను రాష్ట్ర ప్రజానీకమంతా గమనిస్తుందని మండిపడ్డారు.ఈ అంశంపై సమగ్ర దర్యాప్తు జరిపించి గిరిజనులకు న్యాయం చేయాలని కమీషన్‌ను కోరారు.ఎస్సీ,ఎస్టీలకు అన్యాయం జరిగితే ఎట్టి పరిస్థితుల్లో ఊరుకోమని,పెద్ద ఎత్తున ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర కమిటీ తరుపున ఉద్యమాన్ని చేపడతామని తెలిపారు.అరెస్టు అయినవారిలో గిరిజన సంఘం నాయకులు శంకర్‌నాయక్,లక్ష్మణ్ నాయక్; రమేష్ నాయక్,తదితరులు ఉన్నారు.

## అయ్యప్ప ఆంజనేయ మాలాధరులకు అన్నదానం

**నార్కట్‌పల్లి, నవంబర్ 20 ప్రభాతవార్త**



పట్టణ కేంద్రంలోని శ్రీ శ్రీ వారిజాల వేణుగోపాలస్వామి దేవాలయంలో గురుస్వామి మట్టిపల్లి యాదగిరి ఆధ్వర్యంలో దాతల సహకారంతో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో ప్రతి రోజు మధ్యాహ్నం దాదాపు 200 మంది అయ్యప్ప ఆంజనేయస్వామి దీక్షాధరులకు భిక్ష ఏర్పాటు చేస్తున్నారు.కార్యక్రమంలో భాగంగా బుధవారం పట్టణ కేంద్రానికి చెందిన దోసపాటి ప్రసాద్ విశాలి తమ దాతృత్వంతో బుధవారం భిక్ష ఏర్పాటు చేశారు.అన్నదాతలకు స్వాములు శాలువాలతో సన్మానించి ఆశీస్సులు అందించారు.కార్యక్రమంలో దోసపాటి విష్ణుమూర్తి, రఘు, బూర్గు జనార్ధన్, అమరవాది రాములు, పసునూరి శ్రీనివాస్, ఐతరాజు రమేష్, బొశెట్టి శ్రీనివాస్,అయ్యప్ప,ఆంజనేయస్వామి మాలాధరులు,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## టిఎస్ యు.టి.ఎఫ్ గుండ్లపల్లి నూతన మండల కమిటీ ఎన్నిక






**డిండి, నవంబర్ 20 ప్రభాతవార్త** గుండ్లపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టీఎస్ యుటిఎఫ్ నూతన కమిటీని మంగళవారం సాయంత్రం జరిగిన మండల మహాసభలలో ఎకగ్రీవంగా ఎన్ను కోవడమైంది. మండల అధ్యక్షులుగా గండమల్ల రామారావు, ప్రధాన కార్యదర్శిగా పవన్ నారోజు, ఉపాధ్యక్షులుగా కె. హరిలాల్,ఎం. సుజాత, కోశాధి కారిగా వి.శ్రీనయ్య,ఎఫ్.డబ్ల్యూ.ఎఫ్ కన్వీనర్ గా ఎండి ఖాజా రహమతుల్లా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా,ఎన్నికల అధికారిగా జిల్లా ఉపాధ్యక్షులు బక్క శ్రీనివాస్ చారి,జిల్లా సాంస్కృతిక కన్వీనర్ గిరి యాదయ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ నూతన కమిటీకి అభినందనలు తెలుపుతూ, డీఎస్సీ 2024లో నూతనంగా ఎంపికైన ఉపాధ్యాయుల జాయినింగ్ తేదీ పై క్లారిఫికేషన్ ఇచ్చి,వారి మొదటి నెల వేతనాలు త్వరగా అందేలాగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమానికి మాజీ అధ్యక్షులు తిరుపతయ్య, సుధాకర్,సీనియర్ నాయకులు బి.యాదయ్య, పూర్య నాయక్, ధనమ్మ,రాంబాబు,బుజ్జిరాణి,షాహీన్ మరియు నూతన ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజా శ్రేయస్సుకోసం నిరంతరం కృషి చేద్దాం

**నార్కట్‌పల్లి, నవంబర్ 20 ప్రభాతవార్త**



అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నా ప్రజాప్రతినిధులు మరియు నాయకుల ఏకైక కర్తవ్యం ప్రజాశ్రేయస్సేనని నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం అన్నారు.బుధవారం నార్కట్‌పల్లి మండల సిపిఎం పార్టీ నూతన కార్యదర్శిగా ఎన్నికైన చింతపల్లి బయ్యన్నను ఆయన పట్టణ కేంద్రంలో కలుసుకుని శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారానికి సహకారం అందించాలని అన్నారు.కార్యక్రమంలో జిల్లా, మండల, పట్టణ నాయకులు, ఇరు పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బద్దం నర్సింహ్మకు నివాళులు అర్పించిన బత్తుల ఉషయ్య

**నార్కట్‌పల్లి, నవంబర్ 20 ప్రభాతవార్త**



కోమటిరెడ్డి కరుణాకర్ రెడ్డి మామగారు బద్దం నర్సింహ్మా రెడ్డి దశదిన కర్మ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య.ఆయన వెంట బద్దం జగన్ రెడ్డి, కోమటిరెడ్డి కరుణాకర్ రెడ్డి, మోదుగు శేఖర్ రెడ్డి, కొంపల్లి సైదులు, బొడిగె స్వామి తదితరులు ఉన్నారు.

# సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత

మునుగోడు,20నవంబర్,(ప్రభాతవార్త):



మునుగోడు మండలం కల్వకుంట్ల గ్రామానికి చెందిన ఇరువురికి శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహకారంతో సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మంజూరు అయ్యాయి.చెరుకూరి ముత్తమ్మకు రూ.16,500,మేక జానిరెడ్డికి రూ.15వేలు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బుధవారం డిసిసిబి ఉమ్మడి నల్లగొండ జిల్లా చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మునుగోడు మాజీ ఎంపిపి పోలగోని సత్యం,మునుగోడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమనపల్లి సైదులు గ్రామశాఖ అధ్యక్షులు బొందు రవి, స్వామి, యాటీష్‌రెడ్డి, మల్లేష్, యాదయ్య, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గ్రంథాలయ వారోత్సవం

నాంపల్లి,20నవంబర్,(ప్రభాతవార్త):



నాంపల్లి మండల కేంద్రంలో ఉన్నటువంటి గ్రంథాలయంలో బాలలతో గ్రంథాలయ వారోత్స వ కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. బాలల సంక్షేమ సమితి మెంబర్ ఈద భాస్కర్, శాలివాహన సంఘం నాయకుడు కామిశెట్టి యాదయ్య సంయుక్తంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో సిబ్బందిని ఘనంగా సన్మానించారు.బాలలతో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నల్లగొండ జిల్లా బాలల సంక్షేమ సమితి మెంబర్ ఈద భాస్కర్ పాల్గొని మాట్లాడుతూ మన దేశంలో వివిధ మతాలకు చెందిన వారికి సంబంధించిన ఆలయాలు,ఆధ్యాత్మికత కోసం ఉన్నప్పటికీ భారతీయులందరూ ప్రపంచానికి సంబంధించిన పరిజ్ఞానాన్ని సంపాదించాలంటే మాత్రం గ్రంథాలయానికి వెళ్లాల్సి ఉంటుందని, అందరికీ నిజమైన దేవాలయమని,పరిజ్ఞానికి ధనికులు ,పేదలు అనే సంబంధం లేకుండా అందించడమే గ్రంథాలయం ఉద్దేశమన్నారు.ఇక్కడ పని చేస్తూ పాఠకులకు సేవలందించిన గాదేపాక మారయ్యను సన్మానించుకోవడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అజయ్‌కుమార్; సిబ్బంది సంపత్, జి.సైదులు, శంకయ్య,కర్నె వెంకటయ్య,తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి

నార్కట్‌పల్లి, నవంబర్ 20 (ప్రభాతవార్త



డిసెంబర్ 2న మిర్యాలగూడలో నిర్వహించనున్న సిపిఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని మాజీ వైస్ ఎంపిపి కల్లూరి యాదగిరి అన్నారు.బుధవారం మండలంలోని యల్లారెడ్డిగూడెం గ్రామంలో మహాసభల గోడపత్రికను ఆవిష్కరించి మాట్లాడారు.ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై చర్చించి రానున్న కాలంలో పోరాటాలను ఉదృతం చేస్తున్నందుకు మహాసభ వేదిక కానుందని, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని సమావేశాలను జయప్రదం చేయాలని కోరారు.కార్యక్రమంలో మండల కమిటి సభ్యులు కుమ్మరి శంకర్, దండు రవి, బొల్లెద్దు సైదులు, శాఖ కార్యదర్శి దండు నాగరాజు, దండు శ్రీను, దండు శంకరయ్య, వట్టిమర్తి నరసింహా, గంధం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మూడు దశాబ్దాల బిసిల పోరాటమే నేడు కులగణనకు నాంది

...బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్



**మర్రిగూడ,20నవంబర్,ప్రభాతవార్త:** మూడు దశాబ్దాల బిసిల పోరాటమే నేడు తెలంగాణ ప్రభుత్వం బిసి కులగణనకు నాంది పలికిందని ,ప్రతి ఒక్కరూ సర్వేలో పాల్గొని సహకరించాలని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ అన్నారు.బుధవారం మర్రిగూడ మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిసి కుల గణనను కొంతమంది సైంధవుల్లా అడ్డుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ముఖ్యంగా సిపిఎం,బిజెపి నేతలు కూడా బిసి కుల గణనపై వ్యతిరేకించడం విచారకరమన్నారు. ఏది ఏమైనా మీరెంత ఉన్నారో మాకంతే కావాలని బిసి కులగణన ఉద్దేశ్యమన్నారు. ఏది ఏమైనా దామాషా ప్రకారం 42 శాతం బిసిలకు అన్ని రంగాల్లో రిజర్వేషన్ల కేటాయించి సముచిత న్యాయం చేకూర్చాలని రాష్ట్ర ,కేంద్ర ప్రభుత్వాలు కృషి చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర,మండల నాయకులు విజయ్,రాంప్రభు,పగిళ్ల సత్యనారాయణ కుక్కడం ముత్యాలుగౌడ్,వందుల రాములుగౌడ్, వెంకటంపేట బాలయ్య,శ్రీను, కొండల్,నక్క శ్రీను,శ్రీను నాయక్,భాస్కర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకకు హాజరైన ఎమ్మెల్యే కోమటిరెడ్డి లక్ష్మి రాజగోపాల్‌రెడ్డి

మర్రిగూడ,20నవంబర్,(ప్రభాతవార్త:



మర్రిగూడ మండలం శివారులో ఉన్న శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్‌లో జరిగిన వివాహ వేడుకకు బుధవారం మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోమటిరెడ్డి లక్ష్మి రాజగోపాల్‌రెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. నాంపల్లి మండలం కాంగ్రెస్ సీనియర్ నాయకులు పూల వెంకటయ్య కుమార్తె వివాహానికి హాజరై నూతన వధూవరులను వారు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, ముఖ్య అతిథులు పాల్గొన్నారు.

# స్నేహితుని కుటుంబానికి అండగా

చిట్యాల నవంబర్ 20, (ప్రభాతవార్త



తమతో పాటు చదువుకున్న స్నేహితుడు కుటుంబానికి అండగా నిలిచారు చిన్ననాటి స్నేహితులు. 2004 05 విద్యా సంవత్సరంలో పదవ తరగతి తమతో కలిసి చదువుకున్న చిత్రగంటి ప్రభాకర్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందారు. ప్రభాకర్ కి భార్య కుమారుడు కూతురు ఉన్నారు. స్నేహితుని కుటుంబానికి అండగా నిలవడం కోసం ఆనాడు తమతో చదువుకున్న విద్యార్థులు అందరూ కలిసి యాభై వేల రూపాయలను పోగుచేసి బుధవారం రోజున అందజేశారు. భవిష్యత్తులో కూడా కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు సాగర్ల మహేష్, జిట్టా నరేష్, కదారి వెంకన్న, కే శ్రీశైలం, ఊశిరం, కృష్ణ, శేఖర్ తదితరులు ఉన్నారు.




# ఉపాధిహామీ పథకం జిల్లా కమిటీ ఎన్నిక

...జిల్లా కోశాధికారిగా బొమ్మరబోయిన సైదులు



**చండూరురూరల్,20నవంబర్,ప్రభాతవార్త:** నల్లగొండ జిల్లా ఉపాధిహామీ పథకం జిల్లా కమిటీని ఐఎన్‌టియుసి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బోల్లూరి రవి ఆధ్వర్యంలో బుధవారం ఎన్నుకున్నారు.ఉపాధి హామి పథకం చండూరు మండలం కస్తాల గ్రామానికి చెందిన బొమ్మరబోయిన సైదులును జిల్లా కోశాధికారిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ ఎన్నికపై పలువురు ఫీల్డ్ అసిస్టెంట్‌లు హర్షం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు.

# ఘనంగా మాజి మంత్రి పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి జయంతి వేడుకలు

చండూరు,20నవంబర్,(ప్రభాతవార్త:



మాజి మంత్రి ,దివంగత రాజ్యసభ సభ్యులు పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి జయంతి వేడుకలను బుధవారం చండూరు మున్సిపాలిటీలో ఆయన కుమారులు పాల్వాయి శ్రవణ్‌కుమార్‌రెడ్డి,పాల్వాయి శంతన్‌రెడ్డిలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేష్‌యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కారింగు రామ్మూర్తి,మహమ్మద్ గని, కల్లెట్ల మారయ్య,పన్నాల లింగయ్య యాదవ్, ఇరిగి వెంకటేశం,సయ్యద్ జావీద్,జూలూరు వెంకటేశం,తదితరులు పాల్గొన్నారు.

# వాసవిమాత అనుగ్రహం ఆర్యవైశ్యులందరికి కలగాలి

...తేలుకుంట్ల చంద్రశేఖర్

...దేవాలయానికి కిలో వెండి బహుకరణ



**చండూరు,20నవంబర్,ప్రభాతవార్త:** ఆర్యవైశ్యుల కుల దేవత వాసవిమాత అనుగ్రహం ఆర్యవైశ్యులందరికి కలగాలని నల్లగొండ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు తేలుకుంట్ల చంద్రశేఖర్ అన్నారు.నకిరేకల్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో బుధవారం జరిగిన వాసవీమాత విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో చంద్రశేఖర్ పాల్గొని మాట్లాడుతూ వాసవీమాత అనుగ్రహం నకిరేకల్ ఆర్యవైశ్యులందరికీ కలగాలని, ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో,ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటూ దేవాలయం కోసం ఒక కిలో వెండిని బహుకరించారు.ఈ సందర్భంగా ఆయన స్నామన్నారు. వీరి వెంట చండూరు వాసవీమాత గుడి చైర్మన్ తెలుకుంట్ల జానయ్య,మైక్రాన్ సర్వ్ కంపెనీ డీలర్ పోల శ్రీనివాస్,తెలుకుంట్ల రాజకుమారి, తెలుకుంట్ల కృష్ణలీల,నకిరేకల్ పట్టణ వైశ్య సంఘం అధ్యక్షులు వీర్లపాటి నర్సింహారావు, మండల వైశ్య సంఘం అధ్యక్షులు బ్రహ్మదేవర రామ్మోహన్,గర్రె వెంకన్న, బ్రహ్మదేవర పద్మ,వైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

## అధికారులు పట్టించుకోకపోవడంతో .....
## సొంత నిధులతో పారిశుద్ధ్య పనులు

*నార్కట్‌పల్లి, నవంబర్ 20 ప్రభాతవార్త*

వార్డులో పారిశుద్ధ్య పనులు కొవడడంతో దొంగల భయం, పాముల భయంతో ప్రజలు ఆందోళణ చెందుతున్న విషయాన్ని అధికారుల దృష్టికి తసుకువెళ్ళగా వారు కూడా పట్టించుకోకపోవడంలేదని తన దృష్టికి రాగానే ఆ వార్డుకు చెందిన యువ నాయకుడు తన సొంత నిధులతో పారిశుద్ధ్య కార్యక్రమాలను చేపట్టాడు.మండలంలోని యల్లారెడ్డిగూడెం గ్రామంలోని 4వ వార్డులో పారిశుద్ధ్య పనులు చేపట్టకపోవడంతో ప్రజలు పలు విధాలుగా ఇబ్బందులు పడడాన్ని చూసి చలించిన గ్రామ యువనాయకుడు బోయపల్లి సాయి కుమార్ తన సొంత నిధులతో పారిశుద్ధ్య పనులను చేపట్టి పరిసరాలనుశుభ్రం చేయించాడు.భవిష్యత్తులో కూడా ఇటువంటి ప్రజాసేవా




కార్యక్రమాలను చేపట్టడానికి తాను ఎల్లవేళలా సిద్ధంగా ఉంటానని ఆయన హామీ ఇచ్చారు.కన్న తల్లికి ఉన్న ఊరుకు సేవ చేసుకోగలగడం తన అదృష్టంగా భావిస్తానని ఆయన అన్నారు.సాయి కుమార్ సేవా కార్యక్రమాల పట్ల వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.




## నకిరేకల్ లో పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ రజిత శ్రీనివాస్

*నకిరేకల్ ప్రభాతవార్త నవంబర్ 20*



నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డు నందు అమృత్ పథకం కింద వ్యవసాయ మార్కెట్ నందు నిర్మాణం లో ఉన్నటువంటి ఈ ఎల్ ఎస్ ఆర్ ట్యాంక్ ను ఈరోజు మున్సిపల్ చైర్మన్ చౌగోని రజితశ్రీనివాస్ పరిశీలించడం జరుగింది. ట్యాంక్ నిర్మాణం లో పిల్లర్ లకు వినియోగించిన సిమెంట్ కాంక్రీటు నాణ్యత పరీక్ష కొరకు పంపించేందుకు తీసే సాంపుల్ ను ఎందుకు ఎలా తీస్తున్నారో వివరాలు అడిగి పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ కందాల బిక్షం రెడ్డి , కౌన్సిలర్ రాచకొండ సునిల్ , కాంగ్రెస్ సీనియర్ నాయకులు పన్నాల రాఘవరెడ్డి మరియు లింగాల వెంకన్న మరియు మున్సిపల్ ఏఈ గౌతమ్ రాజు తదితరులు పాల్గొనడం జరిగింది చౌగోని రజితశ్రీనివాస్ మున్సిపల్ చైర్మన్, నకిరేకల్

## పార్టీ నాయకునికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

*నార్కట్‌పల్లి, నవంబర్ 20 ప్రభాతవార్త*



మండలంలోని ఎ.పి.లింగోటం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు గట్టిగుండ్ల వెంకన్న జన్మదినం సందర్భంగా ఆయనకు శాలువాలతో సన్మానించి కేక్ కట చేయించి శుభాకాంక్షలు తెలిపారు నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం.పార్టీకి చెందిన ప్రతి నాయకుడు కార్యకర్త తమకు ఆప్తులని ఈ సందర్భంగా ఆయన అన్నారు.కార్యరకమంలో ఎ.పి.లింగోటం, తాజా మాజి సర్పంచ్ నూకల శంకర్, గ్రామ మిత్రపక్ష నాయకులు తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షుడు బందారపు శివరాం ప్రసాద్, గ్రామ శాఖ అధ్యక్షుడు చెరుకు నాగరాజు, యాదవ్ సంఘం చైర్మన్ పల్లగొర్ల లింగయ్య, ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీ విద్యార్ధి గద్దగూటి యాదగిరి, మలిదశ ఉద్యమకారుడు కొత్తపేట స్వామి, యాదవ సంఘం మాజి చైర్మన్ నల్లమల్ల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## సక్రమ నిర్వహణకు విద్యార్థుల సహకారం అవసరం

*నార్కట్‌పల్లి, నవంబర్ 20 ప్రభాతవార్త*



ఎంజియులోని వసతి గృహాలలో శుభ్రత ప్రమాణాలు, నాణ్యమైన భోజన సదుపాయాల నిర్వహణలో విద్యార్థుల సహకారం అవసరం అని ఉపకులపతి ఆచార్య అల్తాఫ్ హుస్సేన్ అన్నారు.బుధవారం హాస్టల్స్ మెస్ సెక్రటరీలు డైరెక్టర్లు, వార్డెన్‌లతో నిర్వహించిన కార్యక్రమంలో వసతి గృహాలలో సదుపాయాలు, అవసరాలు మరియు నాణ్యత ప్రమాణాలతో కూడిన భక్షజనం పై చర్చించారు.విద్యార్థుల భాగస్వామ్యంతో మెస్సులు నిర్వహిస్తున్న దష్ట్యా సఖ్యతతో పరస్పర సహకారంతో నిర్వహించాల్సిన అవసరాన్ని వివరించారు.పేద మధ్య తరగతి కుటుంబాల నేపధ్యాల నుండి వచ్చిన విద్యార్థులు ప్రతి పైసా జవాబుదారీ తనంతో నిర్వహించాల్సిన అవసరముందన్నారు.ఇకపై వసతి గృహాల సందర్శన, నాణ్యత ప్రమాణాల పె ంపునకు విద్యార్థుల భాగస్వామ్యం మరింత ఉండే ఒక నూతన విధానాన్ని రూపొందించాలని అధికారులు సూచించారు.75 శాతం హాజరు నిబంధనను విద్యార్థులు తప్పక పాటించాలని గుర్తు చేశారు.కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య అలువాల రవి, హాస్టల్స్ డైరెక్టర్ డా॥దోమల రమేష్, వార్డెన్లు నీలకంఠం శేఖర్, ఆనంద్, ఆదిరెడ్డి, నవీన్, లోకేష్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

*నకిరేకల్ ప్రభాతవార్త నవంబర్ 20*



నకిరేకల్ పట్టణంలోని మూసీ రోడ్డు నందు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ప్రతిష్టాపన చేసిన శ్రీ శ్రీ శ్రీ వాసవి కన్యాకా పరమేశ్వరి అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి హజరై ప్రత్యేక పూజలు నిర్వహించిన., నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

## శ్రీశ్రీశ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాత విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

*నకిరేకల్ ప్రభాతవార్త నవంబర్ 20*



ఈరోజు నా ఆర్యవైశ్యుల యొక్క ఇలవేల్పైన శ్రీ వాసవి మాత కన్యక పరమేశ్వరి దేవి విగ్రహ ప్రతిష్ట ద్వజారాహన గడస్తంభం పూజా కార్యక్రమంలో పాల్గొని ఆర్యవైశ్య ఆత్మీయ కుటుంబ సభ్యులు అందరూ కూడా సమిష్టిగా సమన్వయంతో సంకల్పంతో వాసవి మాత విగ్రహాన్ని ప్రతిష్ట కార్యక్రమం పూనుకున్న సందర్భంగా వారికి అభినందనలు తెలియజేసిన. దైద రవీందర్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు

## వాసవీమాత అనుగ్రహం ఆర్యవైశ్యులందరికీ ఉండాలి



**నార్కట్‌పల్లి, నవంబర్ 20 ప్రభాతవార్త** ఆర్యవైశ్యకుల దైవం వాసవీమాత అనుగ్రహం అందరు ఆర్యవైశ్యులపై ఉండాలని నల్లగొండ జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తేలుకుంట్ల చంద్రశేఖర్ అన్నారు.బుధవారం నకిరేకల్ ఆర్యవైశ్య సంఘము ఆధ్వర్యంలో జరిగిన వాసవి మాత ఆలయంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠా కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరయి మాట్లాడారు.ఆర్యవైశ్యులందరు సుఖ సంతోసాలతో ఉండాలని, సేవాగుణంతో అమ్మవారి త్యాగశలతకు ప్రతిరూపకంగా ముందుకు సాగాలని కోరారు.దేవాలయ అభివృద్ధికి అరకిలో వెండిని చంద్రశేఖర్ దంపతులు ఆలయ నిర్వాహకులకు అందజేశారు.కార్యక్రమంలో చండూరు వాసవి మాత ఆలయ చైర్మన్ తేలుకుంట్ల జానయ్య, మైక్రాన్ సర్ఫ్ కంపెని డీలర్ పోలా శ్రీనివాస్, తేలుకుంట్ల రాజకుమారి, కృష్ణలీల, జిల్లా మాజి అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి లక్ష్మి శెట్టి శ్రీనివాస్, నకిరేకల్ పట్టణ వైశ్య సంఘం అధ్యక్షుడు వీర్లపాటి నర్సింహ్మా రావు, మండల వైశ్య సంఘము అధ్యక్షుడు బ్రహ్మదేవర రామ్మోహన్, గర్రె వెంకన్న, బ్రహ్మదేవర పద్మ, వైశ్య సంఘం ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే నోముల భగత్

*కేతేపల్లి, నవంబర్ 20, ప్రభాతవార్త:*



కేతేపల్లి మండలం భీమవరం గ్రామానికి చెందిన చెన్నుపాటి దోమ్నిక్ చౌదరి కుమారుని హాలియాలో జరిగిన వివాహానికి నాగార్జునసాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ యాదవ్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. వీరితో పాటు కేతేపల్లి మాజీ ఎంపిపి బడుగుల శ్రీనివాస్ యాదవ్, బడుగుల నాగేశ్వర్‌రావు, బడుగుల ఉపేందర్ యాదవ్, పోలగాని ముత్తిలింగం గౌడ్ పాల్గొన్నారు.

## పలువురి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే వేముల వీరేశం

**కేతేపల్లి, నవంబర్ 20, ప్రభాతవార్త:** కేతేపల్లి మండలం ముసి మహాత్మ జ్యోతిరావ్ పూలే గురుకుల పాఠశాలలో చదువుతున్న గణేష్ అనే విద్యార్థి మంగళవారం ప్రమాదవశాత్తు పాము కాటుకు గురై నకిరేకల్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా బాలుడిని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం బాలుడిని పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకుకొని మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. తదనంతరం కేతేపల్లి మండలం ఇనుపాముల గ్రామానికి చెందిన మాచర్ల లింగమ్మ కరెంటు షాక్ గురై మరణించగా వారి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు.



## ఎంజియు డిగ్రీ పరీక్షలు వాయిదా

*నార్కట్‌పల్లి, నవంబర్ 20 ప్రభాతవార్త*

మహాత్మాగాంధి విశ్వవిద్యాలయం డిగ్రీ 3 మరియు 5వ సెమిస్టర్ పరీక్షలను వాయిదా వేస్తున్నట్లు సిఓఈ డా॥ఉపేందర్ రెడ్డి తెలిపారు.వాయిదా పడిన పరీక్షలు డిసెంబర్ 7వ తారీకు నుండి నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.5వ సెమిస్టర్ సరీక్షలు మధ్యాహ్నం నిర్వహిస్తామని ఒక ప్రకటనలో తెలిపారు.

# పెద్ద ఎత్తున ప్రజా పాలన విజయోత్సవాల జిల్లాస్థాయి సాంస్కృతిక కార్యక్రమాలు

*నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త నవంబర్ 20*

ప్రజాపాలన విజయోత్సవాలలో భాగంగా ఈనెల 23 న నిర్వహించవలసిన ప్రజా పాలన విజయోత్సవ సాంస్కృతిక కార్యక్రమాలను ఒకరోజు ముందుగానే అంటే 22 ననే నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. ఇందుకుగాను యుద్ధ ప్రాతిపదికన ఏర్పాట్లు చేయాలని ఆమె అధికారులను ఆదేశించారు. ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల జిల్లా స్థాయి సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ ఏర్పాట్ల విషయమై బుధవారం ఆమె తన ఛాంబర్లో జిల్లా అదికారులతో సమావేశం నిర్వహించారు. ముందుగా నిర్దేశించిన ప్రకారం ఈ నెల 23 న రాష్ట్ర సంగీత నాటక అకాడమీ చైర్పర్సన్ ఆలేఖ్య పుంజల బృందం ఆధ్వర్యంలో ప్రభుత్వ అభివృద్ధి ,సంక్షేమ కార్యక్రమాలపై సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించ వలసి ఉండగా , వివిధ కారణాలవల్ల జిల్లాలో ఈ కార్యక్రమాన్ని ఒకరోజు ముందుగానే (ఈనెల 22 )నిర్వహిస్తున్నట్లు చెప్పారు. 22వ తేదీ సాయంత్రం 6 గంటల నుండి ఈ కార్యక్రమాలు ప్రారంభమవుతాయని ఆమె తెలిపారు జిల్లాస్థాయి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించే ఎన్జీ కళాశాల మైదానంలో స్టేజి, డయాస్, బ్యారికేడింగ్, సీటింగ్, శానిటేషన్, తాగునీరు, లైటింగ్ ఇతర అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాల్సిందిగా ఆమె సంబంధిత



అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఎంపీలు, శాసనసభ్యులు, ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు కానున్నట్లు తెలిపారు. ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని చెప్పారు. అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, డిఆర్ఓ అమరేందర్, ఆర్డిఓ అశోక్ రెడ్డి ,జిల్లా అధికారులు హాజరయ్యారు .

# విద్యుత్ శాఖ నిర్లక్ష్యంతో పొంచి ఉన్న ప్రమాదం







*కోదాడ టౌన్, ప్రభాతవార్త నవంబర్ 20 :*

కోదాడ పట్టణ విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యంతో స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వ వైద్యశాల వద్ద విద్యుత్ ఘాతం చోటు చూసుకు నే పరిస్థితులు నెలకొన్నాయి. పట్టణంలోని ప్రధాన రహదారి వెంట స్థానిక బాలుర ఉన్నత పాఠశాల వద్ద కొందరు చిరు వ్యాపారులు దుకాణాలను ఏర్పాటు చేసుకొని విద్యుత్ సౌకర్యాన్ని పొందుతున్నారు. ఇట్టి డబ్బా కోట్లు పూర్తిగా రేకులతో చేయటంతో ఈ దుకాణాలకు విద్యుత్ సరఫరా చేసే వైర్లు ప్రమాదకర పరిస్థితిలో ఉన్న విద్యుత్ శాఖ అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టటం లేదు. దీనితో అనుకొని ప్రమాదం సంభవించినట్లయితే విద్యుత్ ఘాతంతో తీవ్ర సంఘటన చోటు చేసుకునే అవకాశం ఉంది. నిబంధన మేరకు కరెంటు పోల్ నుండి 30 మీటర్ల వరకు మాత్రమే సర్వీస్ వైర్ ను అనుమతించవలసిన 30 మీటర్లకు మించి సర్వీస్ వైర్లను ప్రమాదపరితంగా కేటాయించడంతో గాలి ఇతర ఏ కారణం చేతనైనా సర్వీస్ యొక్క ఇన్సులేషన్ తొలగి విద్యుత్ ఘాతం అయ్యే ప్రమాదం పొంచి ఉంది. దీనికి తోడు సర్వీస్ వైర్లను డబ్బా కోట్ల కింద నుండి నిర్లక్ష్యంగా వదిలివేయడంతో ఉన్నత పాఠశాలలో విద్యార్థులు చేతికి ఈ వైర్లు తాకే విధంగా ఉన్నాయి. ఈ ప్రాంతంలోని పాఠశాల విద్యార్థులు తమ సైకిలను నిలబెట్టేందుకు పార్కింగ్ సౌకర్యం కల్పించడంతో పిల్లలు అజాగ్రత్తగా వ్యవహరించినట్లయితే సదరు సర్వీస్ వైర్ల ద్వారా ప్రమాదం జరిగే అవకాశాలు ఉన్నాయి. ఈ పరిస్థితిని పాఠశాల ఉపాధ్యాయులు పలుమార్లు పట్టణ విద్యుత్ ఏఈ కు వివరించిన నేటికీ ప్రమాదకరంగా వేలాడుతున్న వైర్లను సరి చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. అదేవిధంగా స్థానిక ప్రభుత్వ వైద్యశాల ఎదురుగా ఏర్పాటు చేసిన డబ్బాకోట్ల కు విద్యుత్ వైర్లు నిర్లక్ష్యంగా వదిలివేయటంతో ఈ ప్రాంతంలో కూడా ప్రమాదం పొంచి ఉంది ప్రభుత్వ వైద్యశాలలో వేలాడుతున్న విద్యుత్తు సర్వీస్ వైర్లు దరిదాపుగా నేలకు చెరువుగా ఉన్నాయి. ఈ సమీపంలోని వైద్యశాల వైద్యశాలకు వచ్చిన పలువురు సేద తీరేందుకు సమీపంలోని వాటర్ ట్యాంక్ వద్ద ఉంటారు. వీరి వెంట ఉన్న చిన్నారులు ఆకతాయితనంగా చేతికి అందు బాటులో ఉన్న విద్యుత్ వైర్లను లాగినట్లయితే ప్రమాదం జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. వాస్తవంగా బాలుర ఉన్నత పాఠశాల ఎదుట ప్రభుత్వ వైద్యశాల ఎదుట ఏర్పాటు చేసిన డబ్బా కోట్లు ప్రభుత్వ స్థలంలో ఉన్నప్పటికీ వాటికి విద్యుత్ సరఫరా చేయడమే నిబంధనకు విరుద్ధం కాగా కనీస జాగ్రత్తలు పాటించకపోవడం పట్టణ విద్యుత్ శాఖ సిబ్బంది నిర్లక్ష్యాయానికి అద్దం పడుతుంది. వీటితోపాటు పట్టణంలో పలు అంతర్గత రహదారుల వద్ద మున్సిపల్ స్థలాలను డబ్బాలు ఏర్పాటు చేసి వాటికి కూడా దొడ్డి దారిన విద్యుత్ అధికారులు విద్యుత్ కలెక్షన్లను మంజూరు చేస్తున్నారు. ఈ విషయంలో సంబంధిత విద్యుత్ సిబ్బంది కి ముడుపులు ముడుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా అటు విద్యార్థులకు ఇటు వైద్యశాలకు వచ్చిన వ్యక్తుల ప్రాణాలకు ప్రమాదం కలిగించేలా ఉన్న విద్యుత్ సర్వీసు వైర్లను సరిచేయాలని పలువులు పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# పట్టణ కేంద్ర అభివృద్ధికి తోడ్పాటును అందిస్తాం

*నార్కట్పల్లి, నవంబర్ 20 ప్రభాతవార్త*

హైద్రాబాదు విజయవాడ జాతీయ రహదారిపై ఉన్న నార్కట్పల్లి పట్టణ కేంద్రం అటు ఆంధ్ర ఇటు తెలంగాణలకు మధ్య ఉండంతో వ్యాపారాది కార్యకలాపాలకు ఎంతో అనువైన చోటుగా తీర్చిదిద్దడానికి పూర్తి కృషి చేస్తానని నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం అన్నారు. బుధవారం పట్టణకేంద్రంలోని 5వ వార్డులో రూ.5 లక్షల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్డు మరియు ఆయ్యప్ప స్వామి దేవాలయంలో రూ.10 లక్షల వ్యయంతో నిర్మించనున్న కమ్యూనిటీహాల్ పనులకు మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్యతో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం బెల్లి శ్రీను నూతనంగా ఏర్పాటు చేసిన కేసరి సిమెంట్ మరియు ఐరన్ ట్రేడర్స్ షాపును ప్రారంభించి శుభాభినందనలు తెలిపారు. రాష్ట్ర మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్రెడ్డి సహకారంతో మండల అభివృద్ధికి అన్ని విధాలుగా యత్నిస్తానని ఆయన అన్నారు. కార్యక్రమంలో జిల్లా పార్టీ నాయకులు వడ్డె భూపాల్ రెడ్డి, ఎంపిటిసిల ఫోరం వజిజల్లా అధ్యక్షుడు పాశం శ్రీనివాస్ రెడ్డి , మాజి జడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య, పట్టణ అధ్యక్షుడు జెరిపోతుల భరత్, నాయకులు సట్టు సత్తయ్య, ఉంద్ర లింగారెడ్డి, పపుల్లెంల అచ్చాలు, ఐతరాజు యాదయ్య, యానాల రాంరెడ్డి, మాజి సర్పంచ్ దూదిమెట్ల స్రవంతి, వేముల సత్తయ్య, గాయం శ్యాంసుందర్ రెడ్డి, సామ కొండల్ రెడ్డి, వేముల నరసింహ, గడ్డం పశుపతి, సిలివేరు గిరి, ప్రజ్ఞాపురం సత్యనారాయణ, ఎస్.కె.సమ్మద్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# జక్కుల జంగమ్మ మృతి బాధాకరం

...మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్



**చింతపల్లి,20నవంబర్,ప్రభాతవార్త:** చింతపల్లి మండలం గడియగౌరారం గ్రామశాఖ అధ్యక్షులు జక్కుల వెంకటయ్య తల్లి జక్కుల జంగమ్మ మృతి బాధాకరమని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజి శాసన సభ్యులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. బుధవాంర గడియగౌరారం గ్రామంలో జంగమ్మ మృతదేహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. జంగమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. వారి వెంట రమావత్ తులసిరామ్, వరికుప్పల వెంకట్రాములు, శ్రీనివాస్, అర్జున్, చిన్న జంగయ్య, రాజశేఖర్, ఉన్నారు.


# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన నాయకులు



*చింతపల్లి,20నవంబర్,ప్రభాతవార్త:*

గడియగౌరారం గ్రామానికి చెందిన జక్కుల జంగమ్మ బుధవారం మృతి చెందిన విషయం తెలుసుకుని గ్రామ వివిద పార్టీల నాయకులు మృతురాలి పార్థీవదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. నివాళులర్పించిన వారిలో ఘడియ గౌరారం గ్రామ కాంగ్రెస్ నాయకులు మాజి సర్పంచ్ ఉజ్జిని హేమలత నరేందర్రావు, చింతపల్లి మండల టిఆర్ఎస్ పాఈర్ట వైస్ ప్రెసిడెంట్ ఉజ్జిని రఘురామ్రావు, మాజి ఎంపిటిసి కంబాలపల్లి స్వాతి గిరి, ఆదిరాల కృష్ణయ్య, గుండెబోయిన సైదులు యాదవ్, గుండెబోయిన శ్రీశైలంయాదవ్, తుళ్ల రమేష్ యాదవ్, కంబాలపల్లి సైదులు, కార్యకర్తలు ,తదితరులు ఉన్నారు.

# చిన్నారులను ఆశీర్వదించిన కంకణాల వెంకట్రెడ్డి



*చింతపల్లి,20నవంబర్,ప్రభాతవార్త:*

చింతపల్లి మండల కేంద్రంలోని సాయి సుమంగళి గార్డెన్స్లో జరిగిన నసనర్ల గ్రామ రేషన్ డీలర్ పంబాలపల్లి వెంకటయ్య కూతురు తేజస్విని ,కుమారులు రిష్కుమార్, లవన్కుమార్ల నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమంలో బుధవారం బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్రెడ్డి హాజరై చిరంజీవులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు దండేటికార్ ప్రసాద్, మేకల వెంకటయ్య, నసర్లపల్లి గ్రామానికి చెందిన చెట్టిపమల్లి మల్లికార్జున్, జంగిటి కృష్ణ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# బాధ్యతలు విస్మరిస్తే బాధ్యులపై చర్యలు తప్పవ్‌జిల్లా కలెక్టర్ హనుమంతరావు



భువనగిరి ,నవంబర్ 20 ప్రభాతవార్త:

విధుల పట్ల అలసత్వం ప్రదర్శిస్తూ బాధ్యతలను విస్మరిస్తే బాధ్యులపై శాఖాపరమైన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ హనుమంతరావు హెచ్చరించారు. బుధవారం ఉదయం జిల్లా కలెక్టర్ సంక్షేమ అధికారులతో టెలిఫోన్ కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఇందులో భాగంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్నిరకముల వసతి గృహములను, రెసిడెన్సియల్ పాఠశాలలను ఈ వారం నుండి ఆకస్మికంగా తనిఖీచేయడం జరుగుతుందన్నారు.జిల్లాలోని అందరు సంక్షేమ అధికారులు తమ వసతి గృహాలలో, రెసిడెన్సియల్ పాఠశాలలో పచ్చదనం, పరిసరాల పరిశుభ్రత , కిచెన్ గార్డెన్లను పెంపొందించాలని ఆదేశించారు. ఈ సంవత్సరం జిల్లాలో 10 వ. తరగతిలో 100 శాతం ఉత్తీర్ణత సాదించాలని ,అందుకు అనుగుణంగా ప్రణాలికలను రూపొందించాలని ఆదేశించారు. వసతి గృహ సంక్షేమాదికారులు ఇంచార్జి ల నెపంలో తమ భాద్యతలను తప్పించుకోలేరని కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.పేద విద్యార్థుల అభ్యున్నతి కోసం పాటుపడాలన్నారు. ఆహార నాణ్యత విషయంలో , పెంచిన చార్జీల ప్రకారం మెనూ అందించడంలో ఎటువంటి లోపాలు ఉండకూడదని హెచ్చరించారు. వసతి గృహం నిర్వాహణను తమ సొంత ఇంటి నిర్వహణలాగ శ్రద్ధగా నిర్వహించాలని, విద్యార్థుల రూములను ఎప్పటికప్పుడు శుభ్రం చేయిస్తూ పక్కబట్టలు కూడా పరిశుభ్రంగా ఉండేలా చూడాలని చెప్పారు. త్వరలోనే వసతి గృహాలల్లో రాత్రి నిద్రచేస్తానని, అలాగే అందరు ప్రత్యేక అధికారులతో అకస్మాతుగా చేయిస్తానని ,అట్టి సమయంలో పై విషయాలపై సమగ్రమైన దృష్టి సారిస్తామని చెప్పారు. ఈ టెలిఫోన్ కాన్ఫరెన్సులో జిల్లా సంక్షేమ శాఖాధికారులు, రెసిడెన్సియల్ పాఠశాలల జిల్లా కోఆర్డినేటర్లు పాల్గొని వారి శాఖల ద్వార తీసుకుంటున్న చర్యలగురించి జిల్లా కలెక్టర్ కు వివరించారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి

**పెండింగ్లో ఉన్న ధరణి, మీసేవ దరఖాస్తులను వెంటనే క్లియర్ చేయాలి**

**అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు**

భువనగిరి రూరల్ నవంబర్ 20 ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయాన్ని , ప్రభుత్వ ఉన్నత పాఠశాలను బుధవారం కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు , సిబ్బంది సమయపాలన పాటించాలని , పాటించని వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ధరణి పై ఉన్న సమస్యలను ఎమ్మార్వో తో సమీక్షించారు. ధరణి, ఎల్ఆర్ఎస్ కు సంబ ంధించి మీ సేవ లో పెండింగ్ ఉన్న దరఖాస్తులను వెంటనే పరి ష్కరించాలన్నారు. ఆదాయం , కుల ధ్రువీకరణ, కల్యాణ లక్ష్మీ, షాది ము బారక్ వంటి ధృవపత్రాలు ప్రజలకు సకాల ంలో అందజే యాలన్నారు .అనంతరం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. విద్యార్థులు చదువు పై ఆసక్తి పెంపొదించుకునేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. విద్యార్థుల హాజరు వివరాలను తెలుసుకొని పదవ తరగతి విద్యార్థులకు గణితం సబ్జెక్టు పై విద్యార్థిని ప్రశ్నించగా విద్యార్థి మనోజ్ సరైన సమాధానం చెప్పడం పట్ల కలెక్టర్ అభినందించారు. చదువులో వెనుకబాటు ఉన్న పిల్లల పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని,డిజిటల్ తరగతులను విద్యార్థులు ఉపయోగించుకోవాలన్నారు .ఉపాధ్యాయులు విద్యార్థుల పై ఒత్తిడి లేకుండా విద్యనభ్యసించాలని తెలియజేశారు.జిల్లాలో ప్రతిరోజు ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.





## సంబరాలు సరే ఇచ్చిన హామీల అమలు ఏది ?

మోత్కూర్ నవంబర్ 20 ప్రభాతవార్త

ఇచ్చిన హామీలతో పాటు, అర్హులైన పేదలందరికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లను తక్షణమే మంజూరు చెయ్యాలని, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.ఆయన మోత్కూర్ లో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ... గత పదకొండు నెలలుగా ప్రజలు రేషన్ కార్డులకోసం, పెంచిన పెంక్షన్ కోసం వృద్దులు, రైతు భరోసా కోసం రైతులు, ఇందిరమ్మ ఇండ్లకోసం గూడు లేని పేదలు కోటి ఆశలతో ఎదురు చూస్తున్నారని, ఇవి ఏవి ఇవ్వకుండా ప్రభుత్వం విజయోత్సవాలు జరుపుకుంటే ప్రజలు ఎలా పాల్గొంటారని ప్రశ్నించ్చారు. ప్రజా పాలన ప్రభుత్వంగా చెప్పుకుంటున్న ఈ ప్రభుత్వం, దీపావళికి ఇండ్లకు ముగ్గులు పోసి, పేదలకు దీపావళి కానుకగా ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని, ఈ నెల 5, 6, తేదీల నుండి ధరఖాస్తులు స్వీకరించి గ్రామ సభల్లో లబ్ధిదారులను ఎంపిక చేస్తామని ప్రకటనలతో మభ్యపెడుతూ, కాలయాపన చేస్తూ, పేదలను మనోవేదనకు గురిచేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వం ఏర్పడి పదకొండు నెలలు కావస్తున్న, దీపావళి పండుగపోయి పదిహేను రోజులు గడుస్తున్నా, ఇంతవరకు ఇందిరమ్మ ఇండ్ల వ్యవహారం ఓ కొలిక్కి రాలేదని విమర్శించారు. మార్చి నెలలో ఇండ్ల పథకాన్ని ప్రారంభించిన ప్రభుత్వంఎనమిది నెలలు గడుస్తున్నా ఇంతవరకు ఒక్క అడుగు కూడ ముందుకు వేయలేదని, అన్నారు. ఇచ్చిన హామీలు వెంటనే అమలు చెయ్యాలని, ఆశగా ఎదురు చూస్తున్న ఇండ్లులేని పేదలకు ఇప్పటికైన ఇందిరమ్మ ఇండ్లను, రేషన్ కార్డులను, మంజూరు చేసి పేదలను ఆదుకోవాలని, కోరారు. లేని యెడల పేద ప్రజలను పెద్ద ఎత్తున సమీకరించి ప్రభుత్వం పై పోరాడుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు పసునూరి చంద్రరెడ్డి, మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, పానుగుల రమేష్, కురిమేటి యాదయ్య, తదితరులు పాల్గొన్నారు





## స్వతంత్ర ఉద్యమాలలో లైబ్రరీల పాత్ర మరువలేనిది

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్**

భువనగిరి రూరల్ నవంబర్ 20 ప్రభాతవార్త:

లైబ్రరీలో ఎక్కువ సమయాన్ని కేటాయించి పరిజ్ఞానాన్ని పెంపొందించుకొని వ్యవస్థలను మంచి మార్గంలో నడిపించాలని స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ కే గంగాధర్ సూచించారు. జిల్లా కేంద్రంలోని గ్రంథాలయంలో బుధవారం గ్రంథాలయాల అధికారి పి మధుసూదన్ రెడ్డి అధ్యక్షతన 57 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సమావేశంలో ముఖ్యఅతిథిగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కే గంగాధర్ పాల్గొని సరస్వతి చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ .విజ్ఞానం నేర్చుకొని వ్యవస్థను మంచి మార్గంలో పెట్టడానికి పుస్తక పటనానికి ఎక్కువ సమయం కేటాయించాలని అందుకు గ్రంథాలయాలని ఉపయోగించుకోవాలని, స్వాతంత్ర ఉద్యమంలో గ్రంధాలయాల పాత్ర చాలా గొప్పదని తెలిపారు. ఈ సందర్భంగా ఆయనను శాలువా, మేమ్నోటోతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాటూరి బాలేశ్వర్ , జంపాల అంజయ్య , అక్కెనపల్లి నరసింహారావు , ఆవుల వినోద్ , సుతారపు వెంకటనారాయణ , అక్కినపల్లి రఘురామారావు, లైబ్రేరియన్ సిహెచ్ రుకోధర్ , టి యాదగిరి స్వామి, జి రాజ్యలక్ష్మి, ఉద్యోగులు అనిత, కావ్య ,శీను, లక్ష్మమ్మ, పాఠకులు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానోత్సవం చేశారు.

## భువనగిరి వార్త



## ఎరువులు,విత్తనాల దుకాణాలను తనిఖీ

**అధిక రేట్లకు అమ్మితే కఠిన చర్యలు ;**

**వ్యవసాయ శాఖ అధికారి డి మల్లేష్**

భువనగిరి రూరల్ నవంబర్ 20 ప్రభాతవార్త :

భువనగిరి పట్టణంలోని పలు ఎరువుల విత్తనాల దుకాణాలను మండల వ్యవసాయ శాఖ అధికారి డి మల్లేష్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాసంగి సీజన్ ఆరంభమైందనీ డీలర్లు అందరూ నాణ్యమైన ప్రభుత్వ అధికారులచే ఆమోదించబడిన విత్తనాలు మాత్రమే రైతులకు అమ్మాలని, ఎమ్మార్పీ రేట్ల కంటే ఎక్కువ అమ్మినట్లయితే అట్టి డీలర్ల పై కఠిన చర్యలు తీసుకుంటానని అన్నారు. దుకాణంలో వచ్చిన



విత్తనాలకు సంబంధించిన పత్రాలను,రిజిస్టర్లను కంపెనీ ఇన్వాయిసులను తనిఖీ చేశారు.భువనగిరి మండలములో ఇప్పటివరకు 6000 క్వింటాళ్ల వరి విత్తనం రావడం జరిగిందనీ, ఇందులో 4800 కింటాళ్లు రైతులకు అందజేయడం జరిగిందని , ఇంకా 2200 క్వింటాళ్ల వరి విత్తనాలు అందుబాటులో ఉన్నాయనారు. మండలంలో డి ఎ పి, యూరియా, కాంప్లెక్స్ ఎరువులు కూడా సరిపడా అందుబాటులో ఉన్నాయని, డి ఎ పి ఎరువుకు ప్రత్యామ్నాయంగా, సూటిరువులైన సింగిల్ సూపర్ ఫాస్పేట్, కాంప్లెక్స్, ఎరువులను వాడాలని సూచించారు. నానో యూరియాను నానో డీఏపీ ను కూడా రైతులు వాడి రసాయన ఎరువుల ఖర్చులు తగ్గించుకోవాలని కోరారు.

## సిద్ధి లింగేశ్వర స్వామి ఆలయ విమాన గోపురం నిర్మాణానికి శంకుస్థాపన:

బీబీనగర్ నవంబర్ 20 ప్రభాత వార్త:

మండలంలోని వెంకిర్యాల గ్రామంలో గల అతి ప్రాచీనమైన శివాలయం శ్రీ అభీష్ట సిద్ధి లింగేశ్వర స్వామి ఆలయ విమాన గోపురం నిర్మాణానికి మాజీ జడ్పీ చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి తన వంతుగా 11 లక్షలు ప్రకటించడం తో బుధవారం గ్రామ పురోహితులు శేఖర్ పంతులు ఆధ్వర్యంలో శంకుస్థాపన, కలాన్యాసం కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ అధికారి నరేందర్ రెడ్డి, గ్రామ పెద్దలు చెరుకు అచ్చయ్య గౌడ్, చింతల శ్రీనివాస్ రెడ్డి, రచమల్ల శ్రీనివాసులు, తలారి మల్లేష్, చిలుగురాజు శ్రీశైలం, విజయ్, కొండూరు మల్లేష్, మహిపాల్ రెడ్డి, బచ్చు చితబరం, అశోక్, సురేందర్, కృష్ణ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.





# యశోద హాస్పిటల్‌లో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన అత్యాధునిక వైద్య సేవలు

## -శస్త్ర చికిత్స చేసి యువకుడి ప్రాణాలు కాపాడిన యశోద బృందం

మిర్యాలగూడ, నవంబర్ 20 ప్రభాతవార్త

అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన అత్యాధునిక వైద్య సేవలు యశోద హాస్పిటల్‌లో అందుబాటులో ఉన్నాయనిహైదరాబాద్ మలక్‌పేట యశోద హాస్పిటల్ జనరల్ మేనేజర్ చిదుర శ్రీనివాస్ తెలిపారు. బుధవారం స్థానికంగా ఏర్పాటు చేసినవిలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆధునిక కాలంలో వైద్యరంగంలో వచ్చిన అత్యాధునికమైన కీలకమైన మార్పులు పోలిట్రామాస్థితిలో రోగిప్రాణాలు కాపాడేందుకు సాయపడుతయని, సకాలంలో రోగిస్థితిగతుల్ని అంచన వేసి యుద్ధప్రాతిపదికన శస్త్ర చికిత్సలు చేసిఅత్యాధునిక వైద్య సేవలను అందించగలిగితే పోలిట్రామా కేసులలో రోగి ప్రాణాలను కాపాడేందుకు అవకాశముంటుందన్నారు. రోడ్డు ప్రమాదంలోతీవ్రంగా గాయపడిన పోలీట్రామా స్థితిలో ఉన్న భాణావత్ నితిన్ అనే 17 ఏళ్ల యువకుడికి యశోద హాస్పిటల్ వైద్య బృందం 10గంటల పాటుఅత్యంత క్లిష్టతరమైన శస్త్ర చికిత్స చేసి కాపాడిందన్నారు. న్యూరో సర్జన్ డాక్టర్ సాయిజ్‌కృష్ణన్, ఆర్థోపెడిక్ సర్జన్స్ డాక్టర్ ప్రపుల్, డ్టార్ పుష్పక్‌లతో కలిసి 10గంటల పాటు శ్రమించి



రోగికి శస్త్ర చికిత్స చేసినట్లు తెలిపారు. రోగి తలలోని ప్రాక్చర్స్‌ని సరిచేసి మెదడుపై బారం పడకుండా చేసి ప్రాక్చర్స్‌ని సరి చేశారని తెలిపారు. ప్లాస్టిక్ సర్జన్ డాక్టర్ చంద్రమౌళి ముఖ్యంలో ఫ్యాక్చర్స్‌ని సరి చేసి ముఖరవిందాన్ని సరిదిద్దనట్లు తెలిపారు. ద్విచక్రవాహనాలపై వెళ్లే వారు తప్పని సరిగాహెల్మెట్ ధరించాలని, కారులో ప్రయాణించే వారు ప్రతి ఒక్కరు సీటు బెల్ట్ విధిగా పెట్టుకొని ప్రయాణం చేయాలన్నారు. ఈ సమావేశంలో న్యూరో సర్జన్ డాక్టర్‌సాయిజ్‌కృష్ణన్, ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ ప్రపుల్, పిఆర్‌ఓ ఎ.వాసుకిరణ్‌రెడ్డి, మిర్యాలగూడకు చెందిన ప్రముఖ డాక్టర్ బాలాజీ తదితరులున్నారు.

# ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

## -సిపిఎం జిల్లా మహాసభలను విజయవంతం చేయాలి

## -రాష్ట్ర కమిటి సభ్యులు డబ్బీకార్ మల్లేష్

మిర్యాలగూడ, నవంబర్ 20 ప్రభాతవార్త

డిసెంబర్ 2,3,4 తేదీల్లో మిర్యాలగూడ జరిగే సిపిఎం జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు డబ్బీకార్ మల్లేష్‌అన్నారు. బుధవారం స్థానికంగా మిర్యాలగూడ మండల కమిటి సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిపిఎం 21వ జిల్లా మహాసభల సందర్భంగాడిసెంబర్ 2న మిర్యాలగూడలో జరిగే బహిరంగ సభకు వేలాదిగా ప్రజలు స్వచ్ఛందంగా తరలిరావాలన్నారు. కమ్యూనిస్టు పోరాటాలు లేనిదే పాలక పక్షాలుతమ ఇష్టానుసారంగా పెట్టుబడిదారులకు అనుకూలంగా పాలనా కొనసాగిస్తాయని, ప్రజావ్యతిరేక విధానాలను నిలబడి పోరాడేది కమ్యూనిలేనన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేయాలని, ప్రజలకు ప్రభుత్వంపై విశ్వాసం పోకముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు. రైతులు



పండించిన వరి, పత్తి పంటలను కొనుగోలు చేసి డబ్బులను వెంటనే ఖాతాలో వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటి సభ్యుల వీరేపల్లి వెంకటేశ్వర్లు, రవినాయక్, మల్లు గౌతమ్‌రెడ్డి, మంగారెడ్డి, సీనియర్ నాయకులు రామూర్తి, రమేష్, రామకృష్ణ, గోవింద్‌రెడ్డి, ఉన్నం వెంకటేశ్వర్లు, లింగయ్య, పొదిల శ్రీనివాస్, నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.

# నేడు మండలస్థాయి సైన్స్ సంబరాలు

మిర్యాలగూడ, నవంబర్ 20 ప్రభాతవార్త

ఈనెల 21న మండలస్థాయి సైన్స్ సంబరాలను ఆయా మండల కేంద్రాల్లో నిర్వహిస్తున్నట్లు జనవిజ్ఞానవేదిక నల్లగొండ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగుత్తికొండ సుదర్శన్‌రెడ్డి, రాఫెల్‌లు తెలిపారు. బుధవారం స్థానికంగా వారు మాట్లాడుతూ పాఠశాల స్థాయిలో 8,9,10 తరగతిలో ప్రథమస్థానంలోనిలిచిన ముగ్గురు విద్యార్థులను ఒక జట్టుగా చేసి ఆ పాఠశాల తరుపున ఒక జట్టుగా ండలస్థాయి, జిల్లా, రాష్ట్రస్థాయి వరకు ప్రతిభను బట్టి పంపనున్నట్లు తెలిపారు. మిర్యాలగూడ మండల విద్యార్థులకు బకాల్‌వాడపాఠశాల, మాడ్గులపల్లి మండల విద్యార్థులకు జడ్‌పిహెచ్ఎస్ మాడ్గులపల్లి,దామరచర్ల మండల విద్యార్థులకు జడ్‌పిహెచ్ఎస్ దామరచర్ల, వేములపల్లి విద్యార్థులకు ఎంఆర్‌సి వేములపల్లిలో, అడవిదేవులపల్లి మండల విద్యార్థులకుఎంఆర్‌సి అడవిదేవులపల్లిలో పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. విద్యార్థులు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాల యాజమాన్యాలుఈ కార్యక్రమానికి సహరించాలన్నారు. వివరాలకు సెల్: 9848828288, 9908290911ను సంప్రదించాలన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటి సభ్యులు కోలా శ్రీనివాస్, జిల్లా కోశాధికారి ఉస్మాన్‌అలీ,సీనియర్ నాయకులురమణారెడ్డి, మధుసూదన్, ప్రభాకర్, ప్రభాకర్‌రెడ్డి, రాంబాబు, సోమేష్, వెంకటేశ్వర్లు, యుగేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం.

మఠంపల్లి. నవంబర్ 20 ప్రభాతవార్త:



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మి చెంచలక్ష్మి సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు బుధవారంశాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు ,అర్చనలు నిర్వహించారు . స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్ ,ఆలయ కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు పద్మనాభచార్యులు, రామాచార్యులు, లక్ష్మీనరసింహామూర్తి, బద్రి నారాయణ చార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మిర్యాలగూడ వార్త

# సంఘ సమస్యలపై అందరి సహకారంతో పనిచేయాలి

## -విద్యుత్ ఓసి ఉద్యోగుల డివిజన్ నూతన కార్యవర్గం

మిర్యాలగూడ, నవంబర్ 20 ప్రభాతవార్త



తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఓసి ఉద్యోగుల సంక్షేమ అసోసియేషన్ మిర్యాలగూడ డివిజన్ సాధారణ సమావేశాన్ని బుధవారం స్థానిక మిర్యాలగూడ రైస్‌మిల్లర్స్‌అసోసియేషన్ భవనంలో నిర్వహించారు. మిర్యాలగూడ డిఈ సుధీర్‌కుమార్, రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు సంపత్‌రెడ్డి, కంపెనీ అధ్యక్ష, కార్యదర్శులు విజయ్‌కుమార్, రవీందర్‌రెడ్డిల సమక్షంలో డివిజన్ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. డివిజన్ అధ్యక్షులుగా చిరంజీవి, కార్యదర్శిగా కృష్ణారెడ్డి, డివిజన్ కార్యవర్గ అధ్యక్షులుగా మాధవరెడ్డి, కోశాధికారిగా మధు, మహిళా అధ్యక్షురాలుగా ఝాన్సీలను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన కార్యవర్గం సంఘ సమస్యలపై అందరి సహకారంతో పనిచేయాలన్నారు. నూతన కార్యవర్గాన్ని ఏఈలు శ్రీనివాస్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, ఉదయ్‌కుమార్‌లు అభినందించారు.ఈ కార్యక్రమంలో సబ్ ఇంజనీర్లు సీతారామారావు,గోపికృష్ణ, ఓసి అసోసియేషన్ సభ్యులు కోటిరెడ్డి రాజేశ్వరరావు, గోపాల్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛంద సంస్థల సేవలు అభినందనీయం

## ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ, నవంబర్ 20 ప్రభాతవార్త



పేదల సేవలో లయన్స్‌క్లబ్ ఇలాంటి స్వచ్ఛంద సేవలు చేయడం అభినందనీయమని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్)అన్నారు. బుధవారం పట్టణంలోని రామచంద్రగూడెం టీకేవీ రంగాచార్య– రంగనాయకమ్మ మెమోరియల్ లయన్స్‌క్లబ్ కంటి హాస్పిటల్‌లో నిర్వహించినఉచిత కంటి వైద్య శిబిరంలో అపరేషన్ చేయించుకున్న రోగులకు ఎమ్మెల్యే బిఎల్ఆర్–మాధవి దంపతులు ఉచిత కంటి అద్దాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల సేవలో లయన్స్‌క్లబ్ సేవలు అభినందనీయమని, కంటి చూపు మందగించిన రోగులకు ఇలాంటిఉచిత వైద్య కంటి ఆరోగ్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మిల్లర్స్ నాయకులు గుడిపాటి నవీన్, ముక్కపాటివెంకటేశ్వర్‌రావు, డాక్టర్ రాజు, డైమాండ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాల నియంత్రణలో విద్యార్థులకు అవగాహన.

త్రిపురారం. ప్రభాతవార్త:

సమాజానికి పెను సవాల్ గా మారిన మత్తు పదార్థాల, మత్తు పానీయాల వినియోగం,విక్రయం, అక్రమ రవాణా పట్ల విద్యార్థులు అవగాహనతో కూడిన పాత్ర పోషించి సమాజ అభివృద్ధిలో వాటిని పారద్రోలేలా విద్యార్థుల పాత్ర కీలకమని మండల విద్యాధికారి రమావత్ రవి నాయక్ అన్నారు. బుధవారం మండలంలోని చెన్నాయి పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మత్తు పానీయాలు, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.అదేవిధంగా గంజాయి, డ్రగ్స్ తదితర మత్తు పదార్థాల వినియోగంలో తల్లిదండ్రులను అప్రమత్తం చేస్తూ వారికి అవగాహన కల్పించాలన్నారు. అదేవిధంగా మార్చిలో నిర్వహించనున్న పదవ తరగతి వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు విద్యార్థులు ప్రత్యేకమైన కార్యాచరణతో ప్రణాళిక బద్దంగా చదువుకొని అత్యుత్తమ ఫలితాలు సాధించాలన్నారు. అందుకొరకు ఇంటర్నెట్, సెల్ ఫోన్లు, టీవీలకు దూరంగా ఉంటూ చదువుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. పదవ తరగతి ఫలితాలు వారి భవిష్యత్తును మార్చే అవకాశం ఉన్నందున నిర్దేశిత లక్ష్యాల మేరకు పని చేసి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉమ్మడిసైదిరెడ్డి, ఉపాధ్యాయులు సత్యనారాయణ, సైదయ్య, స్వామి, లక్ష్మి, మాలోతు దశరథ నాయక్, ఝాన్సీ, విజయలక్ష్మి, తిరుపతమ్మ, నరేందర్, శ్రీనివాస్ తదితరులు న్నారు.



# అమరవీరుల త్యాగాలు వృధా కావు

*తిరుమలగిరి నవంబర్ 21 ప్రభాతవార్త.*

,అమరవీరుల త్యాగాలు వృధా కావని బుధవారం తిరుమలగిరి మండల కేంద్రంలో తి.రిలీలీ జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్ అధ్యక్షత జరిగిన సభలో సిపిఐ ఎం ఎల్ న్యూడెమోక్రసి జిల్లా కార్యదర్శి మండరి డేవిడ్ కుమార్ అన్నారు. ఈ సభకు ముందుగా మండల కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించి సభలో అమరవీరులకు 2 నిముషాలు మోనం పాటించి వారి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. సిపిఐ ఎంఎల్ అగ్ర నాయకులు.చంద్రా పుల్లారెడ్డి, ఏమ్మెల్సీ నీలం రామచంద్రయ్య.. ఆనాడు సిపిఐ ఎంఎల్ రాష్ట్ర కార్యదర్శిపొట్ల రామ నరసయ్య లాంటి వాళ్లను.1975 ఎమర్జెన్సీలో కాంగ్రెస్ వెంగల్ రావు గవర్నమెంట్ కాల్చి చంపిందని వందలాది మంది విప్లవకారులని పొట్టనపెట్టుకున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో ।నీగిగీ జిల్లా కార్యదర్శి గంట నాగయ్య, జిల్లా ఉపాధ్యక్షులు



కునుకుంట్ల సైదులు, శిదీలీగీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలేబోయిన కిరణ్, అరుణోదయ జిల్లా నాయకులు తడకమళ్ళ సంజీవ, ఎస్ డి ఎల్ సి నాయకులు మొగిలి అంజయ్య, జాజుల సామేలు, బయ లింగయ్య, కందుకూరి కొండయ్య,యాదగిరి అంజయ్య, పరశురాం, నర్సయ్య, శిదీలీగీ జిల్లా అధ్యక్షులు పుల్లూరి సింహద్రి, డివిజన్ కార్యదర్శి పిడమర్తి భరత్ తదితరులు పాల్గొన్నారు




# కెసిఆర్ మహా వృక్షం మొక్క అనుకుంటే అవివేకం

*.తుంగతుర్తి, నవంబర్ 20, ప్రభాతవార్త*

మహా వృక్షం లాంటి కెసిఆర్ ను బిఆర్ఎస్ పార్టీని పీకే దమ్ము సీఎం రేవంత్ రెడ్డికి లేదని తుంగతుర్తి మాజీ శాసనసభ్యుడు డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం మండల పరిధిలోని అన్నారం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... అబద్దాలకోరు, అబద్దాలకు పర్యాయపదంగా ఉన్నటువంటి దగాకోరు ప్రజలను మోసం చేస్తున్నటువంటి నీచుడు సీఎం రేవంత్ రెడ్డి అని అన్నారు. మంగళవారం వరంగల్ లో జరిగిన సభలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ కెసిఆర్ అనే మొక్కను ఇక ఎదగనీయ్యను అని ప్రగల్భాలు పలుకుతూ శపథం చేయడం ఆయన అవివేకానికి నిదర్శనం అన్నారు. ఎవరు మొక్క, ఎవరు మహావృక్షం, ఏ మొక్క ఎక్కడ మొలుస్తుంది, ఏ మొక్కను ఎవడు మలవనీయడు అనే కనీస సోయి లేకుండా మాట్లాడుతూ భావ దారిద్ర్యం తో కొట్టుమిట్టాడుతున్న దౌర్భాగ్యుడు సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన దగ్గర నుండి ఈరోజు వరకు పెట్టిన ప్రతి మీటింగ్ లో కెసిఆర్ తిట్టడమే సీఎం పనిగా పెట్టుకున్నాడని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు, తెలంగాణ రాష్ట్ర జాతిపిత, చావు నోట్లో తలపెట్టి తెలంగాణను సాధించి,



10 సంవత్సరాలు నిర్విరామంగా శ్రమించి తెలంగాణను అభివృద్ధి పథంలో తీసుకపోయి తెలంగాణ అభివృద్ధి రేటును పెంచిన మహానీయుడు కేసీఆర్ అని అన్నారు..ఈ సమావేశంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, తిరుమలగిరి మండల అధ్యక్షుడు సంకేపల్లి రఘునందన్ రెడ్డి, నాగారం మండల అధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య,జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్, దొంగరి శ్రీను, దుర్గయ్య, కడారి దాసు,గోపగాని శ్రీను, ఉప్పుల నాగమల్లు, ఉప్పుల సైదులు, మట్టిపల్లి వెంకట్, వెంకన్న, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత.

*.నూతనకల్.. నవంబర్ 20 ప్రభాతవార్త..*



మండల పరిధిలోని యడవల్లి గ్రామానికి చెందిన భయ్య మల్లయ్య ( పెరుగు) ఇటీవల మృతిచెందగా తుంగతుర్తి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ ఆదేశానుసారం తుంగతుర్తి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గాజుల తిరుమలరావు మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేసి ఒక క్వింటా బియ్యాన్ని బుధవారం ఆర్థిక సహాయంగా అందజేశారుగ్రామ శాఖ అధ్యక్షులు బొడ్డు వెంకన్న, యాదవ సంఘం అధ్యక్షులు బయ్య గంగయ్య,బుర్ర లింగయ్య,బయ్య ముత్తయ్య (డాన్),బయ్య ముత్తయ్య, భయ్య సోమమల్లు, మల్లయ య్య,గంగయ్య,లింగయ్య, వెంక న్న,శ్రీను,పెద్దింటి నాగలింగం, ఏనుగుతల కృష్ణ,మరిపెద్ది రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు పనులు ప్రారంభం


*తిరుమలగిరి నవంబర్ 20 ప్రభాతవార్త.*



తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డు లో ఆంజనేయస్వామి ఆల్నయ దగ్గర సి.సి రోడ్లు పనులను మున్సిపల్ చైర్ పర్సన్ శాగంటి అనసూయ రాములు బుధవారం ప్రారంభించారు. ఎమ్మెల్యే మందుల స్థలాల ఆదేశాల మేరకు పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ఎల్సొజు నరేష్, జిల్లా కాంగ్రెస్ నాయకులు సుంకరి జనార్దన్, కాంగ్రెస్ బృందం వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఏసుప్రభు చూపిన శాంతి మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలి

*తుంగతుర్తి,నవంబర్ 20,*



ప్రభాతవార్త ఏసుప్రభు చూపిన శాంతి, కరుణ, దయ మార్గాల్లో ప్రతి ఒక్కరూ నడవాలని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరి గారి ప్రీతం కోరుకున్నారు. బుధవారం మండల పరిధిలోని అన్నారం గ్రామంలో నూతనంగా నిర్మించిన స్థానిక సి ఎస్ ఐ చర్చి ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాస్టర్లు సంఘస్థల సమక్షంలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏసుప్రభు అనుగ్రహంతో అందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, గ్రామ మాజీ సర్పంచ్ మిట్ట గడుపుల అనుఖ్, మండల ఉపాధ్యక్షులు చింతకుంట్ల వెంకన్న, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు తప్పట్ల శంకర్, నాయకులు దాసరి శ్రీను, కలకోట్ల మల్లేష్, కొండ రాజు,మాచర్ల అనిల్, మిరియాల నాగయ్య, మంగళపల్లి నాగరాజు, పోలేపాక అంజయ్య, వంగాల దాసు, మిర్యాల జనార్ధన్, మిరియాల శ్రీను, చింతకుంట్ల హరీష్, మడిపెద్ది నవీన్, తదితరులు పాల్గొన్నారు

# ప్రజా పాలనపై కళా యాత్ర

*నాగారం నవంబర్ 20 ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై తెలంగాణ సంస్కృతిక కళాకారులచే బుధవారం వర్ధమానుకోట ఫణిగిరి గ్రామాలలో కళాయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలపై పాటల రూపంలో అవగాహన కల్పించారు. ఇందిరా మహిళా శక్తి పేరుతో స్వయం సహాయక సంఘాలకు నిధులు కేటాయిస్తూ మహిళలకు చేయూతనిస్తుందని అన్నారు. పేద ప్రజల అభివృద్ధి ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మారయ్య సాంస్కృతిక సారధి టీం లీడర్ ఈర్ల సాయి గడ్డం ఉదయ్ వెన్నెల నాగరాజు పాలకుర్తి శ్రీకాంత్ మాగి శంకర్ పాక ఉపేందర్ మేడిపల్లి వేణు గజ్జి మంజుల సిరిపంగా రాధా మల్లపాక శిరీష ఆశా కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# మాదక ద్రవ్యాల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలి.

*నాగారం నవంబర్ 20 ప్రభాతవార్త.*

మాదక ద్రవ్యాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై ఐలయ్య అన్నారు. బుధవారం మండల పరిధిలోని నాగారం బంగ్లాలో ప్రజలకు మత్తు పదార్థాల వల్ల కలిగే నష్టాల గురించి అవగాహన కల్పించారు. పిల్లలు చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఆయన వెంట కానిస్టేబుల్స్ ఎల్లయ్య రవీందర్ గ్రామస్తులు తదితరులు ఉన్నారు.



# కెసిఆర్ ప్రభుత్వంలో ఎస్సీ కార్పొరేషన్ను నిర్వీర్యం చేశారు ..

*గారి ప్రీతంతుంగతుర్తి, నవంబర్ 20,*

ప్రభాత వార్త ముమ్మాటికీ తెలంగాణకు కెసిఆర్ కలుపు మొక్కనే అని అలాంటి మొక్కను రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఎదగనీయబోమని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరి గారి ప్రీతం పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని అన్నారం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... గత పది సంవత్సరాల కాలంలో ఒక్క దళితుని కూడా ఎస్సీ కార్పొరేషన్ ద్వారా లోన్లు ఇప్పిచ్చిన పాపను పోలేదని ఎద్దేవా చేశారు. కెసిఆర్ ఇంట్లో పెద్ద జీతగానిగా పనిచేస్తూ రేవంత్ రెడ్డి పై అవాకుల సవాకులు పేలుతున్నాడని మండిపడ్డారు. గతంలో ఇసుక దోపిడీ చేసిన గత ఎమ్మెల్యేకు చీర పంపిస్తున్నామని, ఆ చీరను కట్టుకొని బస్సు ఎక్కితే ఫ్రీ బస్సు లేదో తెలుస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతి పేద కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత కరెంటును ఇచ్చిన ఘనత రేవంత్ రెడ్డి అన్నారు. ప్రతి యూనివర్సిటీలో స్కిల్ డెవలప్మెంట్ పెట్టి యువత అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి తోడ్పాటు అందిస్తున్నారని తెలిపారు. పది సంవత్సరాలు పరిపాలించి ఇసుక దోపిడి చేసిన నువ్వు మా రాష్ట్ర ముఖ్యమంత్రిపై అనిత వ్యాఖ్యలు చేస్తే బీఆర్ఎస్ పార్టీని నామరూపాలు లేకుండా చేస్తామని ఆగ్రహం వ్యక్తం చేశారు. నీ ఓటమికి మండలంలో ఉన్న నాయకులు కార్యకర్తలు కంకణ బద్ధులై తరిమి కొట్టిన నీకు బుద్ధి రాలేదని అన్నారు. మరోసారి మా రాష్ట్ర ముఖ్యమంత్రిపై నోటి దురుసు వ్యాఖ్యలు చేస్తే ఖబర్దార్ అని హెచ్చరించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, గ్రామ మాజీ సర్పంచ్ మిట్ట గడుపుల అనుఖ్, మండల ఉపాధ్యక్షులు చింతకుంట్ల వెంకన్న, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు తప్పట్ల శంకర్, నాయకులు దాసరి శ్రీను, కలకోట్ల మల్లేష్, కొండ రాజు,మాచర్ల అనిల్, మిరియాల నాగయ్య, మంగళపల్లి నాగరాజు, పోలేపాక అంజయ్య, వంగాల దాసు, మిర్యాల జనార్ధన్, మిరియాల శ్రీను, చింతకుంట్ల హరీష్, మడిపెద్ది నవీన్, తదితరులు పాల్గొన్నారు







## అంగరంగ వైభవంగా శ్రీ రాధాకృష్ణ కళ్యాణ మహోత్సవం

*తుర్కపల్లి ,నవంబర్ 20 ప్రభాతవార్త*

తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామ పరిధిలోగల రామ్ శెట్టి పల్లిలో బావా నంద రాధాకృష్ణ మఠం 33వ వార్షికోత్సవం సందర్భంగా శ్రీ రాధాకృష్ణ కళ్యాణోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేద బ్రాహ్మణులు వేద మంత్ర చరణాలతో కళ్యాణ తంతును కమనీయంగా నిర్వహించారు. ఉదయం గణపతి పూజ, పుణ్యాహావాచనం, గురుపూజ ,అభిషేకం, పుష్పార్చన, అఖండ హరే రామ నామ సంకీర్తన అనంతరం స్వామివారి కల్యాణాన్ని నిర్వహించారు. భక్తులు కళ్యాణ అనంతరం అమ్మవారికి ఒడిబియ్యాన్ని సమర్పించి మొక్కులను తీర్చుకున్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని మహాత్మ అప్పాల విశ్వనాథ గురుదేవుల దివ్య ఆశీస్సులతో శ్రీ పాండురంగ ఆశ్రమం అప్పల సత్యనారాయణ శర్మ , విట్టల్ శర్మ, అప్పల రసరాజు శర్మ ,అప్పల గోపాల శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు .కార్యక్రమం



నిర్వాహకులు గట్టు బాలయ్య, గట్టు రాజయ్య, గట్టు వెంకటేశం సహకారంతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొడారి లక్ష్మీనారాయణ, కొడారి రాములు, సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షుడు అంబటి చెన్న కిష్టయ్య , తుర్కపల్లి కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు బొ రెడ్డి మహిపాల్ రెడ్డి ,జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్మిరిశెట్టి నరసింహులు, పలుగుల మైసమ్మ దేవాలయం చైర్మన్ కొక్కొండ సత్తయ్య, ఆయుష్ అనుభవ వైద్యుల సంఘం మండల అధ్యక్షుడు పెండెం రవి, రామ్ శెట్టి పల్లి భక్త బృందం సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు

## అతి తక్కువ కాలంలో ప్రజా వ్యతిరేకత సీఎంగా రేవంత్ రెడ్డి



*రాజాపేట, నవంబర్ 20 ప్రభాతవార్త*

దేశంలోనే అతి తక్కువ సమయంలో ఎక్కువ శాతం ప్రజా వ్యతిరేకత ఎదుర్కొంటున్న సీఎంగా రేవంత్ రెడ్డి చరిత్రలో నిలువనున్నారని యాదాద్రి భువనగిరి జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి ఊట్కూర్ అశోక్ గౌడ్ ఘాటు విమర్శ చేశారు. బుధవారం రాజాపేట మండల కేంద్రంలో జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహం ముందు రాజపేట మండల పార్టీ అధ్యక్షులు దాచేపల్లి రాజు ఆధ్వర్యంలో నిరసన రాస్తారోకో కార్యక్రమాన్ని చేపట్టి సీఎం దిష్టిబొమ్మ దగ్ధం చేసిన సందర్భంగా మాట్లాడారు. ఏడాది పాలన పేరుతో ప్రజా పాలన సంబరాల కార్యక్రమంలో భాగంగా వరంగల్ లో జరిగిన సభలో ప్రభుత్వం చేపట్టిన ప్రజా సంక్షేమ పథకాలు వివరిస్తూ, ప్రజలకు అందిస్తున్న మరిన్ని సేవా కార్యక్రమాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించాల్సి ఉండగా, ప్రధాని మోదీ, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి లను విమర్శించడం సిగ్గుచేటు అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూరు అశోక్ గౌడ్, రాజపేట మండల పార్టీ అధ్యక్షుడు దాచేపల్లి రాజు, కుమ్మరి లక్ష్మణ్, దాచేపల్లి శ్రీనివాసులు, భూక్య శ్రీనివాస్ నాయక్, మహమ్మద్ ఖాజా, బూర్గు రాజశేఖరరెడ్డి, మెండు భగవాన్ రెడ్డి, శంకర్, వనం ఆనంద్, బెడిద కృష్ణ, కిష్టయ్య, సంగం మధు, మార్క శివ, దిడ్డి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆంజనేయ స్వామి కళ్యాణ మహోత్సవం

*త్రిపురారం. ప్రభాతవార్త:*

మండలంలోని అంజన పల్లి గ్రామ చౌరస్తాలో కొలువై ఉన్న భక్తాంజనేయ స్వామి వార్షిక కళ్యానోత్సవ వేడుకలు బుధవారం ఆంజనేయ మాలధారణ స్వాముల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి ఆకు పూజ, అభిషేకాల అనంతరం అంగరంగ వైభవంగా సురేష్, ఎలమంద గురుస్వామి, నాగయ్య గురుస్వామి ల ఆధ్వర్యంలో కల్యాణోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారిని ప్రత్యేకంగా చందనం పోసి పూలమాలలు, తమలపాకులతో సుందరంగా అలంకరించి భజనలతోపూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారికి భక్తులు ప్రత్యేక పూజలు చేసి మొ క్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో కొప్పోలు వెంకటేశ్వరరావు, రేపాల శ్రీనివాస్, పుట్టల శ్రీనివాస్, కోడదల వెంకన్న, బుర్రి ఎల్లయ్య గురు స్వాములు, భక్తులు తదితరులు. పాల్గొన్నారు ,



## సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేసిన బీజేపీ నాయకులు

*ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :*



రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ దిష్టిబొమ్మను మండల కేంద్రంలో బీజేపీ నాయకులు బుధవారం దగ్ధం చేశారు. ఈ సందర్భంగా బిజెపి మండల శాఖ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్ మాట్లాడుతూ సీఎం రేవంత్ గతంలో సోనియా గాంధీ బలిదేవత అన్న వ్యక్తి నేడు దేవత ఎలా అయిందో చెప్పాలని, ఇదే రేవంత్ రెడ్డి జెడ్పిటిసి ఎన్నికల్లో కొడంగల్ లో కిషన్ రెడ్డి గారి బొమ్మ పెట్టుకొని జెడ్పిటిసి అయిన సంగతి మర్చిపోయారా, కిషన్ రెడ్డి దగ్గరికి వెళ్లి కార్పొరేట్ సీట్ కావాలని అడిగిన విషయం గుర్తు లేదా అని ప్రశ్నించారు. కిషన్ రెడ్డి విమర్శించే స్థాయి రేవంత్‌రెడ్డిది కాదన్నారు.పట్టణ అధ్యక్షులు లోడి వెంకటయ్య, యువమోర్చా అధ్యక్షులు పైళ్ల ప్రశాంత్, మండల కార్యదర్శి బూడిద నరసింహ, బిజెపి సీనియర్ నాయకులు వ్యాస శ్రీనివాస్ రెడ్డి, లోడి మహేష్,బండారు సాయి, గడ్డంసామి, మధు, కోరే రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

*రాజపేట, నవంబర్ 20 ప్రభాతవార్త ..*



పిల్లలు మత్తు పదార్థాలకు దూరంగా ఉండి, సంతోషకరమైన బాల్యాన్ని గడపాలని యాదాద్రి భువనగిరి జిల్లా కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి పెసరు లింగారెడ్డి అన్నారు. బుధవారం అంతర్జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా రాజపేట మండలంలోని బేగంపేట ప్రాథమిక ,ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులతో మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించి ప్రసంగించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థులతో స్నేహపూర్వకంగా ఉంటూ, వారిని చెడు అలవాట్లకు దగ్గర కాకుండా చూడాలని సూచించారు. తెలంగాణా ప్రభుత్వం మాదకద్రవ్యాల వాడకం, రవాణా పైన ప్రత్యేక నిఘా పెట్టి,కట్టడి చేయడానికి శ్రద్ధ చూపిస్తుందని అన్నారు. అనంతరం మండలం లోని మల్లగూడెం ప్రాథమిక పాఠశాల లో మండల విద్యాధికారి చందా రమేష్ తో కలిసి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీకాంత్,వంశీధర్,ఉపాధ్యాయులు నరేష్ ,ప్రదీప్ ఖన్నా,రమేష్ ,కొండల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

*తుర్కపల్లి ,నవంబర్ 20 ప్రభాతవార్త*



తుర్కపల్లి మండల కేంద్రంలో బిజెపి మండల పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు..ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు శత్రు నాయక్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలను వెంటనే వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మోడీ గూర్చి మాట్లాడే నైతిక అర్హత ముఖ్యమంత్రికి లేదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి మేకల శ్రీనివాస్, మాజీ మండల అధ్యక్షుడు లక్ష్మీనారాయణ గౌడ్, ప్రధాన కార్యదర్శిలు ఏడుమూల ఆంజనేయులు, జక్కుల వెంకటేష్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు భాస్కర్, ఎస్టీ మోర్చా మండల అధ్యక్షుడు రాము నాయక్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## యాదగిరీషుని సేవలో మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*



యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి వారిని రాష్ట్ర ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్, పరిశ్రమలు, వాణిజ్యం, శాసన వ్యవహారాల మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు దర్శించుకున్నారు. దేవస్థానం ఆవరణంకు చేరుకున్న ఈయనకు దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఏ.భాస్కరరావు మర్యాదపూర్వకంగా పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. శ్రీస్వామి వారి ఆర్జిత సేవలు, అభిషేక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం మంత్రికి వేదపండితులు వేదాశీర్వచనం అందజేయగా .. కార్యనిర్వహణాధికారి భాస్కరరావు స్వామి వారి ప్రసాదం, మెమోంటోను అందజేశారు.

## గందమళ్ళ రిజర్వాయర్ త్వరగా పూర్తి చేయాలి

*రాజాపేట నవంబర్ 20 ప్రభాతవార్త*

గంధ మల్ల రిజర్వాయర్ పనులు వెంటనే పూర్తి చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు తెలిపారు. బుధవారం రాజపేట మండల కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ మండల కౌన్సిల్ సమావేశం జంగ ఆంజయ్య ఆధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅదితిగా భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు హాజరై మాట్లాడుతూ యాదాద్రి జిల్లాలో సాగు తాగునీటి విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రకటనలు చేస్తున్నారు కానీ అవి ప్రకటనలకే పరిమితమైనాయన్నారు. బునాదిగాని కాలువకు నిధులు మంజూరు చేసినట్టుగా ప్రభుత్వం ప్రకటన చేసింది కానీ పనులు ప్రారంభించడంలో వెనుకంజలో ఉన్నారని మూసి ప్రక్షాళన విషయంలో కేంద్రం రాష్ట్రం నిధులు సరిపడా తీసుకురావాల్సిన అవసరం ఉన్నదని నాలుగు సంవత్సరాల సమయం లో మూసి కాలువ ప్రక్షాళన సాధ్యం కాదని యుద్ధ ప్రాతిపదికన పనులు తక్షణమే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఆర్భాటాలు తగ్గించి పనులు తక్షణమే ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. ఆలేరు నియోజకవర్గం లోని గల గందమల్ల రిజర్వాయర్ చాలా ప్రాముఖ్యత గల ప్రాజెక్టు అని రిజర్వాయర్ త్వరగా పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ సమావేశంలో బండి జంగమ్మ ,జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి రాజపేట మండల కార్యదర్శి చిగుర్ల లింగం, ఒగ్గు కరుణాకర్ రచ్చ నర్సింలు, ఎండి దస్తగిరి ,గంధ మల్ల రాజయ్య ,ముక్క శ్రీశైలం, మాచర్ల నరసయ్య ,రవి ,దయ్యాల సిద్దులు తదితరులు పాల్గొన్నారు.



## రైతులకుపిఆర్ఏ కార్యక్రమం పై అవగాహన

గరిడేపల్లినవంబర్20(ప్రభాతవార్త)

గరిడేపల్లి తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం మల్లారెడ్డి అగ్రికల్చర్ యూనివర్సిటీ విద్యార్థులు పి ఆర్ ఏ కార్యక్రమంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు,భాగస్వామ్య గ్రామీణ మదింపు ప్రభుత్వేతర సంస్థలు , అంతర్జాతీయ అభివృద్ధిలో పాలుపంచుకున్న ఇతర ఏజెన్సీలు ఉపయోగించే విధానం. అభివృద్ధి ప్రాజెక్టులు కార్యక్రమాల ప్రణాళిక , నిర్వహణలో గ్రామీణ ప్రజల జ్ఞానంఅభిప్రాయాలను చేర్చడం ఈ విధానం లక్ష్యంపై వివరించారు దీనికి సంబంధించిన గ్రామ పటం, చపాతీ పటం, సమస్యల చెట్టు ,కలముల పాఠం, జనాభా సంఖ్య ,కులాల వారిగా భూమి విస్తరణ, వంటి బొమ్మలతో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తాహసీల్దార్



బండ కవిత రెడ్డి డిప్యూటీ తాసిల్దార్ స్రవంతి. తాసిల్దార్ కార్యాలయం సిబ్బంది,రైతులు, మల్లారెడ్డి అగ్రికల్చర్ విద్యార్థులు భావన రెడ్డి, అక్షయ, చందన, హర్షిణి ,వర్షా, అలియా బేగం, అలేఖ్య, తదితరులుపాల్గొన్నారు.

# హుజూర్ నగర్ వార్త

## అక్రమ రవాణా పై నిఘా పెంచాలి

### ఎస్పీ సన్ ప్రీత్ సింగ్

పాలకవీడు, నవంబర్20:(ప్రభాత వార్త)



పోలీసు స్టేషను లో రికార్డులు తనిఖీ చేస్తున్న ఎస్పీ అంతరాష్ట్ర సరిహద్దుల్లో అక్రమ రవాణా పై నిఘా పెంచాలని సూర్యాపేట జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ అన్నారు . బుధవారం పాలకవీడు పోలీసు స్టేషన్ ను సందర్శించారు . స్టేషన్ లో రికార్డ్స్, నేరాల నమోదు, కేసుల దర్యాప్తు రికార్డులను, కోర్టు ఫైల్స్ పరిశీలించారు. నేరాల్లో స్వాధీనం చేసుకున్న వాహనాలు తనిఖీ చేశారు. స్టేషన్ ఆవరణ ను పరిశీలించారు. మండలానికి అంతరాష్ట్ర సరిహద్దు కృష్ణ పట్టి సరిహద్దు వెంట నిఘా పటిష్టం గా ఉంచాలని అక్రమ రవాణా ను అడ్డుకోవాలని ఆదేశించారు. పోలీసు స్టేషన్ కు వచ్చే ప్రతి పిర్యాదుపై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని చెప్పారు . ఫిర్యాదు దారునికి కనీస సౌకర్యాలు కల్పించి, వారితో మర్యాదగా ప్రవర్తించి సహాయ సహకారాలు అందించాలని సూచించారు. నిత్యం వాహనాల తనిఖీలు, డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు చేయాలని ఆదేశించారు . కార్డనాన్ సెర్చ్ లు నిర్వహించి ప్రజలకు బరోసా కల్పించాలని సూచించారు. అక్రమ రవాణా కు పాల్పడే పాత నేరస్తులపై నిఘా పెంచాలని చెప్పారు . మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వొద్దని తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ చరమంద రాజు, ఎస్ ఐ లక్ష్మీ నర్సయ్య ఉన్నారు.

## నిరుపేదలకు అండ మంత్రి ఉత్తమ్

పాలకీడునవంబర్20(ప్రభాతవార్త)



నిరుపేదలకు మంత్రి ఉత్తమ్ కొండంత అండగా నిలుస్తున్నారని తాజా మాజీ సర్పంచ్, సీనియర్ జిల్లా కాంగ్రెస్ నాయకులు మాలోతు మోతిలాల్ నాయక్ అన్నారు. బుధవారం బెట్టే తండా గ్రామం లో బంజావత్ కమ్లికి మంజూరైన రూ 60 వేల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును పంపిణీ చేసిన సందర్భంగా మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులు పడుతూ ప్రైవేటు వైద్యశాలల్లో లక్షలు ఖర్చు చేసి వైద్యం చేయించుకున్న లబ్ధిదారులను ఆదుకునేందుకు మంత్రి ఉత్తమ్ చేస్తున్న కృషి మరువలేనిదని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ రామారావు, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు నాగేష్, శివాజీ కిషన్, వినోద్, సైదులు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర కుటుంబ సర్వేకు మండల ప్రజలంతా సహకరించాలి

### - ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీ

మేళ్లచెరువు నవంబర్ 20 ప్రభాతవార్త

మండలంలోని 14 గ్రామ పంచాయితీల పరిధిలోగల అన్ని గ్రామాల్లో బుధవారం సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల వివరాలు నమోదుచేసే సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే కార్యక్రమాలను ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీ పరిశీలించారు. మండలంలోని ప్రజలంతా సర్వే నమోదుకు సహకరించాలని, కుటుంబ సమాచారాలను తప్పులు లేకుండా నమోదు చేయించాలని కోరారు. సర్వే ఎన్యుమరేటర్లు, సర్వే సిబ్బంది ప్రత్యేక శ్రద్ధతో ప్రతి కుటుంబంలో నమోదు చేయాలన్నా రు. ఈ



కార్యక్రమాల్లో సర్వే సూపర్‌వైజర్లు కాకుమాను వెంకటరెడ్డి, మహ్మద్ మోషన్ బాబా, కన్నెకంటి శైలజ, దేవిశెట్టి రమణ, చింతలచెరువు గోపి, పొనగండ్ల నారపురెడ్డి, హబీబున్నీసా, రామిశెట్టి శ్రీనివాస్, చలికంటి నరేష్, హసావత్ సుశీలతోపాటు 96 మంది ఎన్యుమరేటర్లు, సర్వే సిబ్బంది, గ్రామ పంచాయితీల కార్యదర్శులు పాల్గొన్నారు.

## వైభవంగాఅయ్యప్ప స్వామి మండల పూజ

నేరేడుచర్ల, నవంబర్ 20(ప్రభాతవార్త)



నేరేడుచర్ల పట్టణంలో ని శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో బుధవారం అయ్యప్ప స్వామి మండల పూజా మహోత్సవాన్ని అత్యంత వైభవంగా, భక్తి శ్రద్ధలతో, అంగ రంగ వైభవంగా నిర్వహించారు. పాత రామాలయం నుండి కళశాలను మేళ తాళాల తో ఊరేగింపుగా దేవాలయానికి తీసుకువచ్చి. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మంటపం పై అయ్యప్ప స్వామి ఉత్సవ విగ్రహాన్ని ఏర్పాటు చేసి 18 మెట్లు నిర్మించారు. గురుస్వాములు చిన్నపల్లి శ్రీనివాస్, చిట్యాల శ్రీను, ఐల శ్రీనులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు, పంచామృత అభిషేకం, హోమాలు నిర్వహించాగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. స్వామియే శరణం అయ్యప్ప నామస్మరణాలతో ఆలయం మొత్తం మారుమోగింది. అనంతరం మహా అన్నదానం నిర్వహించారు. సాయంత్రం ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో అయ్యప్ప స్వామి ఉత్సవ విగ్రహాన్ని ఉంచి పట్టణ పురవీదుల్లో ఊరేగించారు. ఽ మార్కెట్ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్ రెడ్డి, మత్స్యశాఖ చైర్మన్ పేరబోయిన వీరయ్య, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు అరిబండి సురేష్ బాబు, మాజీ మున్సిపల్ చైర్మన్ జయబాబు, లక్ష్మీరెడ్డి, కిషోర్, పుర్ణ చంద్రా రెడ్డి, శంకర్, శంకర్ రెడ్డి, గణేష్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## మత్తు పదార్థాల నిర్మూలనపై విద్యార్థినిలకు అవగాహన

మఠంపల్లి. నవంబర్ 20. ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో బుధవారం మఠంపల్లి పోలీస్ వారి ఆధ్వర్యంలో మత్తు పదార్థాల నిర్మూలనపై విద్యార్థినిలకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా మఠంపల్లి ఎస్సై రామాంజనేయులు మాట్లాడుతూ విద్యార్థినిలు మత్తు పదార్థాల కు బానిసలు కావద్దని తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా చదువులలో రాణించి మంచి ఉద్యోగాలలో స్థిరపడి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని ఆయన అన్నారు ఉపాధ్యాయులు విద్యార్థినిలకు పాఠశాల దశలోని చదువులతోపాటు



సామాజిక కార్యక్రమాలపై అవగాహన కల్పించాలని వారిని మంచి విద్యార్థినిలుగా తీర్చిదిద్దాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి ఉపాధ్యాయులు విద్యార్థినిలు పాల్గొన్నారు

## బీఆర్ఎస్ పార్టీ గిరిజన నాయకులు ముందసుఅరెస్ట్

నేరేడుచర్ల,నవంబర్20(ప్రభాతవార్త)

లగచర్లలో గిరిజన రైతులపైన జరిగిన దాడిని ఖండిస్తూ హైదరాబాద్ లోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో జరిగే గిరిజన సంఘాల సమావేశానికి తరలివెళ్లకుండా బుధవారం నేరేడుచర్ల పోలీసులు బీఆర్ఎస్ పార్టీ గిరిజన నాయకులను ముందస్తుగా అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లగచర్లలో గిరిజనులపైన జరిగిన దాడులకు నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గిరిజనులం కలిసి ఉద్యమిస్తామన్నారు. అరెస్టు అయిన వారిలో నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షులు లావు డ్యా శ్రీనునాయక్, మండలాధ్యక్షుడు మాలోత్ శంకర్ నాయక్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బాణోతు బాలు, రవీందర్, బాషా నాయక్ ఉన్నారు.



## ఎస్సీ వర్గీకరణను ప్రాణాలొడ్డయినా అడ్డుకుంటాం

హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 20 ప్రభాతవార్త

ఎస్సీ ఎ బి సి డి వర్గీకరణను ప్రాణాలర్పించైనా అడ్డుకొని న్యాయం సాధిస్తామని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నియోజకవర్గ కన్వీనర్ దగ్గుపాటి బా బూరావు, రాష్ట్ర కోకన్వీనర్ ఎర్రమళ్ల రాములు లు అన్నారు. వర్గీకరణకు వ్యతిరేకంగా మాల మహానాడు నాయకులు హుజూర్‌నగర్ పట్టణంలో బుధవారం ర్యాలీ నిర్వహించి, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించి అనంతరం టౌన్‌హాల్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ వల్ల దేశంలో 1267 కులాలకు అన్యాయం జరుగుతుందని అన్నారు. డిసెంబర్ 1న హైద్రాబాద్‌లో జరిగే మాల మహానాడు ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక గర్జన సభను జయప్రదం చేయాలని కోరారు. రాజా ్యంగబద్ధంగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కల్పించిన రిజర్వేషన్ల విషయంలో మాలలకు అన్యాయం చేసే చర్యలు అడ్డుకుంటామని అనా న్నరు. ఈ సమావేశంలో సూర్యాపేట జిల్లా కన్వీనర్ వీర్లాల వేణుబలరాం, జిల్లా కోకన్వీనర్ నామా నాగయ్య, కట్ల సైదులు, ఆసోదా రవి, పోతుల జ్ఞానయ్య, లచ్చుమళ్ల నర్సింహారావు, గొట్టెముక్కల రాములు, దాసరి పున్నయ్య, పాశం కోటమ్మ, ఆంతోని, అరుణ్, రాంబాబు, కోటేశ్వరరావు, ప్రవీణ్, నర్సింహారావు, ప్రసాద్, సుహాసిని, నగేష్, చప్పిడి సైదులు, దాసరి రాములు, కొప్పుల ప్రసాద్, కాశయ్య, వెంకటేశ్వర్లు, బాబూరావు, తిరపయ్య, రాయప్ప, శ్రీను, ప్రసాద్ తదితరు లు పాల్గొన్నారు.



## ప్రజా ప్రయోజనం మీడియా బాధ్యత

చౌటుప్పల్, నవంబర్ 20 ప్రభాతవార్త

ప్రజా ప్రయోజనాలకు దోహదపడే పథకాలతో మీడియా తన కర్తవ్యాన్ని నిర్వహించాలని తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణంలోని ఎస్‌ఎం.రెడ్డి గార్డెన్స్‌లో టియుడబ్ల్యుజె(ఐజెయు) జిల్లా ఉప్పాక్షులు దోనూరి రాంరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ప్రింట్, ఎలక్ట్రానిక్స్ మీడియా ప్రతినిధుల ఆత్మీయ సమ్మేళనంకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డిని మీడియా ప్రతినిధులు జగమాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సంచలనాలకు కాకుండా ప్రజల పక్షపాతిగా వ్యవహరిస్తూ, మీడియా స్వేచ్ఛగా తన బాధ్యతల్ని నిర్వహించేందుకే ఫోర్త్ ఎస్టేట్‌గా పిలువబడుతోందన్నారు. ప్రస్తుతం పోషిస్తున్న పాత్రకు ఎంతో తేడా ఉందని, వ్యాపార కోణంలో మీడియాను కొనసాగిస్తే ప్రజల ఆకాంక్షలు భగ్నమౌతాయన్నారు. భావ వ్యక్తీకరణకు సోషల్ మీడియా పురుడు పోసుకోవడం శుభ పరిణామమే అయినా ఆ స్వేచ్ఛను వ్యక్తిగత ప్రయోజనాల కోసం దుర్వినియోగం చేయడం సహించరానిదన్నారు. రాష్ట్రంలో జర్నలిస్టుల సంక్షేమం కోసం మీడియా అకాడమీ తన వంతు కృషి చేస్తుందన్నారు. జర్నలిస్టులకు ఆరోగ్య పథకం, ఇంటి స్థలాలు, ఇండ్లు అందించే దిశలో కృషి చేస్తున్నామన్నారు. తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం ఐజెయు రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ మాట్లాడుతూ నాడు ఉమ్మడి రాష్ట్రంలో, నేడు తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టుల గొంతుకగా పనిచేస్తున్న ఏకైక సంఘం ఐజెయు అన్నారు. వర్కింగ్ జర్నలిస్టుల ఉద్యమంలో యాభై ఏండ్ల నుంచి క్రియాశీలక పాత్ర పోషిస్తూ, జాతీయ స్థాయిలో జర్నలిస్టుల గొంతుకగా నిల్చిన శ్రీనివాస్‌రెడ్డిని మీడియా అకాడమీ చైర్మన్‌గా కొనసాగించడం మీడియా రంగానికి శుభ



పరిణామమన్నారు. చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు మాట్లాడుతూ ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టులకు తమవంతు సహాయం చేస్తామన్నారు. ప్రెస్ క్లబ్ నిర్మాణం, జర్నలిస్టుల ఇండ్ల స్థలాలు ఇచ్చేలా స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహకారంతో త్వరలోనే పరిష్కరించే దిశగా ముందుకు సాగుతామన్నారు. కాగా అంతకు ముందు పెద్దకొండూరులోని సాయి యాదాద్రి వృద్ధాశ్రమంలో వర్కింగ్ జర్నలిస్టులకు ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరంను ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సమావేశంలో యూనియన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎంబ నర్సింహులు, పోతంశెట్టి కరుణాకర్, జాతీయ కౌన్సిల్ సభ్యులు ఎలిమినేటి ఇంద్రారెడ్డి, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు మల్లేశం, జర్నలిస్టుల ఆరోగ్య కమిటీ సభ్యులు జహంగీర్, సీనియర్ జర్నలిస్టులు సుర్వంటి మహేందర్‌రెడ్డి, పందుల నర్సింహ, చిదుగుళ్ల జంగయ్య, దొడ్డి రాములు, ఉబ్బు లింగస్వామి, దోనూరి జగన్‌రెడ్డి, పోలోజు శ్రీనివాసచారి, బొమ్మ మల్లేశం, ఊదరి శ్యామ్‌సుందర్, కొత్తోజు కుమారస్వామి, బొల్లోజు సందీప్, బొడిగె ప్రభాకర్, బోదుల నరేష్, సుర్వి కిరణ్, లింగా నాయక్, ఎండి.రఫీ, చిలువేరు సంజీవ, కలకొండ సంజీవ తదితరులున్నారు.

## సెంట్రింగ్ చోరీకి వచ్చిన ముఠాను పట్టుకుని పోలీసులు

### ఇద్దరు వ్యక్తులు అరెస్టులు, ఒకరు పరారు. ఆటో సీజ్

చౌటుప్పల్, నవంబర్ 20 ప్రభాతవార్త

చౌటుప్పల్ పట్టణంలోని వలిగొండ రోడ్డులో గల కెపిఆర్ కాలనీలో వరగంటి భానుప్రకాష్ నిర్మాణం చేపట్టిన ఇంటి వద్ద మంగళవారం రాత్రి నిర్మాణానికి ఉపయోగించే స్లబ్ సెంట్రింగ్ ఇనుప సామాగ్రిని అపహాయించుకెళ్తున్న ఆటోను పట్టుకున్నట్లు సిఐ మన్మథ కుమార్ తెలిపారు. సెంట్రింగ్ మేస్త్రీ ఊదరి నర్సింహ వెంచర్‌లో నిర్మిస్తున్న ఇంటి వద్దకు వచ్చిన సమయంలో అక్కడ ముగ్గురు వ్యక్తులు ఇనుప సెంట్రింగ్‌ను ఆటోలో లోడ్ చేయడాన్ని గుర్తించి ఆటో నెం.ఎపి13వై 5420ను గుర్తించారు. అక్కడ లోడింగ్ చేస్తున్న ముగ్గురు వ్యక్తులను గుర్తించి పట్టుకునేందుకు ప్రయత్నించగా ఒక్కరు తప్పించుకుని వెళ్లగా ఇద్దరు అందులో ముషీరాబాద్‌కు చెందిన ఒకరు మహ్మద్ ఇబ్రహీం(37), గుల్షన్ నగర్‌కు చెందిన మరో వ్యక్తి మహ్మద్ ఆసిఫ్ అలీ(20)లను అదుపులోకి తీసుకోగా, కుకట్‌పల్లికి చెందిన యాట బాబు(50) పరారు అయినట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు జరుపుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిచిత వ్యక్తులు కాలనీల్లోకి వచ్చిన వెంటనే వంద నెంబర్‌కు డయల్ చేయాలని ఆయన సూచించారు.




## చౌటుప్పల్ వార్త



## పోరు చరిత్ర కలిగిన పార్టీ కమ్యూనిస్ట్ పార్టీ

- సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు

హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 20 ప్రభాతవార్త



ప్రజా పోరాటాలు చేసిన చరిత్ర కలిగిన పార్టీ కమ్యూనిస్ట్ పార్టీ అని సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం హుజూర్‌నగర్ పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో కమ్యూనిస్ట్ పార్టీ 100 సంవత్సరాల వారోత్సవాల కరపత్రాన్ని ఆవిష్కరించి ఆయన మాట్లాడుతూ భారతదేశంలో స్వాతంత్ర్యానికి పూర్వమే దేశంలో ఆవిర్భవించి ఒకవైపు పీడిత, తాడిత హక్కుల కోసం పోరాడుతూనే దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న ఆదర్శవాద సిద్ధాంతాలు కలిగిన పార్టీ కమ్యూనిస్ట్ పార్టీ అన్నారు. దేశంలో దోపిడీకి, కార్పోరేట్ శక్తులకు వ్యతిరేకంగా పోరాడుతూ పేద, బడుగు, కార్మిక, కర్షక వర్గాల అభ్యున్నతి కోసం రాజీలేని పోరా టాలు కమ్యూనిస్ట్ పార్టీ చేస్తుందన్నారు. లౌకిక వామపక్ష వాద భావాలున్న సిపిఐపార్టీలో యువత చేరి మత, బూర్జువా పార్టీలకు వ్యతిరేకంగా ఐక్యంగా ఉద్యమిం చాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు దేవరం మల్లీశ్వరి, పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, నాయకులు గిన్‌రెడ్డి వెంకటరెడ్డి, జడ శ్రీనివాస్, యల్లావుల రమేష్, జక్కుల రమేష్, జడ వెంకన్న, మామిడి నర్సయ్య, జక్కుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## 26న జరిగే కార్మిక సంఘాల నిరసన కార్యక్రమం జయప్రదం చేయాలి

హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 20 ప్రభాతవార్త

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశంలోని 10 జాతీయ కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు ఈనెల 26న నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో జరిగే నిరసన, ధర్నా కార్య క్రమాన్ని జయప్రదం చేయాలని ఐఎన్‌టియుసి నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు బెల్లంకొండ గురవయ్య, గుంటిక కరుణాకర్‌రెడ్డిలు పిలుపునిచ్చారు. బుధవారం హుజూర్‌నగర్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ధర్నా కార్యక్రమ కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడుతూ కార్మిక వ్యతిరేక చట్టాలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పెంచిన డీజిల్, గ్యాస్ ధరల వల్ల నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్పోరేట్ శక్తులకు ఎర్ర తివాచి పరిచి పేద, కార్మిక వర్గాల సంక్షేమం గాలికొదిలేశారని విమర్శి ంచారు. కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు, అర్హులైన కార్మికులకు పింఛన్ రూ.10వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాశం రామరాజు యాదవ్, మేళ్లచెరువు ముక్కంటి, ఎరగాని గురవయ్య, చింతకాయల రాము, చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి, ముస్తాఫా, చప్పిడి సావిత్రి, గడ్డం వెంకటమ్మ, కత్తుల రవీందర్, శ్రీనివాస్, కందుల వెంకన్న, మద్దం నాగేందర్, జాన్‌సైదా, శీలం వీరయ్య, సతీష్ తదితరులు పాల్గొన్నారు.




## బేగంపేట చెరువులోనికి నీళ్లు మళ్లింపు.

రాజాపేట, నవంబర్ 20 ప్రభాతవార్త

గోదావరి జలాల కాల్వల నుండి బుధవారం రాజాపేట మండలం గండి చెరువులోకి నీటిని మళ్లించారు. ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కృషితోనే ఇబ్రహీంపురం వద్ద కాల్వ నుండి బేగంపేట చెరువులోనికి నీళ్లు వస్తున్నాయని ఈ సందర్భంగా రైతులు స్థానిక కాంగ్రెస్ నాయకులు కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో బేగంపేట గ్రామ శాఖ అధ్యక్షులు కాసుల భాను భైరపాండురంగం, సీనియర్ నాయకులు పెంట గోపాల్, కిరణ్, పులి సత్తయ్య, రైతులు నీల రమేష్, గుర్రం కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వపాఠశాలల్లో ప్రత్యేకంగా ప్రతిజ్ఞ

రాజాపేట, నవంబర్ 20 ప్రభాతవార్త

అంతర్జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా బుధవారం రాజపేట మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ప్రార్థన సమయంలో విద్యార్థులు ప్రత్యేక ప్రతిజ్ఞ చేశారు. మండల విద్యాధికారి చందా రమేష్ ఆధ్వర్యంలో సుమారు మూడు నిమిషాలు ఈ ప్రతిజ్ఞ విద్యార్థులచే సామూహికంగా చేపట్టారు. ప్రత్యేక సామూహిక ప్రతిజ్ఞ అనంతరం పాము కుంట ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాలతి మాట్లాడారు. ఉపాధ్యాయులు బాలరాజు తదితరులున్నారు.

## యాదగిరి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం చేసిన ప్రభుత్వ విప్

రాజపేట, నవంబర్ 20 ప్రభాతవార్త

రాజపేట మండలం రఘునాథపురం గ్రామంలో ఇటీవల హత్యకు గురైన మజ్జిగ యాదగిరి కుటుంబాన్ని బుధవారం ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పరామర్శించారు. ఆర్థిక సాయం అందజేశారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో కిసాన్ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్, రాజపేట మండల యువజన విభాగం అధ్యక్షులు ఇంజ నరేష్, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## నర్సింహాచార్య జయంతి వేడుకలను జయప్రదం చేయండి



చౌటుప్పల్, నవంబర్ 20 ప్రభాతవార్త

స్వర్గీయ ఎదునోదు నర్సింహాచార్య 86వ జయంతి వేడుకలను ఈ నెల 24న చౌటుప్పల్‌లో నిర్వహించడం జరుగుతుందని, విపంచి ఫౌండేషన్ చైర్మన్ అనుముల శ్రీనివాస్ తెలిపారు. వేడుకల సందర్భంగా వివిధ రంగాల్లో సేవలు అందించిన వారికి జ్ఞాపికలు, అవార్డులను అందజేడం జరుగుతుందని, అధిక సంఖ్యలో తరలి వచ్చి జయ ప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జ్యోతిష్య నిపుణులు కూరేళ్ల నర్సింహాచారి, ఎదునోజు చంద తదితరులున్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

చౌటుప్పల్, నవంబర్ 20 ప్రభాతవార్త

చౌటుప్పల్ మున్సిపాలిటీలోని లక్కారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కుటుంబాలకు చెందిన వంగూరి అనూషకు రాజీవ్ ట్రస్టు చైర్మన్ డా॥రావుల మాధవరెడ్డి సహకారంతో సమకూర్చిన రూ.15 వేల నగదును బుధవారం ట్రస్టు ప్రధాన కార్యదర్శి ఎం.ఎ.ఖయ్యూం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డిలు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ కాసర్ల మంజుల శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ పాశం సంజయ్‌బాబు, నల్ల నర్సింహ, బోయ రామచంద్రం, లందగిరి బీమయ్య, సామకూర రాజయ్య, నందగిరి యాదయ్య, గుండెబోయిన ఐలయ్య, బద్రి గాలయ్య, బద్రి బాలరాజు, వంగూరి సునిల్, వంగూరి సదా, పాశం జానీ తదితరులున్నారు.

## మోడీని విమర్శించే స్థాయి రేవంత్ రెడ్డికి లేదు

### బిజెపి ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

*భువనగిరి రూరల్ నవంబర్ 20 (ప్రభాతవార్త)*


భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరామ్ ఆధ్వర్యంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా, పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరామ్ మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో బీబీనగర్ ఎయిమ్స్, పోచంపల్లి టెక్స్టైల్ పార్క్, వరంగల్ సమ్మక్క సారక్క యూనివర్సిటీ, కాజీపేట రైల్వే కోచ్, భువనగిరి ఖిల పర్యాటక రంగా అభివృద్ధి కోసం రోప్ వే, ఇలా తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం నిధులను కేటాయిస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు నెరవేర్చక పోగా బిజెపిపార్టీ, మంత్రులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ దుర్భాషలాడిన సంఘటనను ఖండిస్తూ ముఖ్యమంత్రి స్థానంలో ఉండి విచక్షణ కోల్పోయి మాట్లాడితే భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నార్ల నర్సింగరావు, మునిసిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ, ఆకుతోట రాము, పట్టణ ఉపాధ్యక్షులు యాట వెంకట్, పట్టణ ప్రధాన కార్యదర్శి రాళ్లబండి కృష్ణచారి, మంగు నరసింహారావు, నాగరాజు, కొలిచేలిమ మల్లికార్జున్, తాడూరి రాజశేఖర్, నాయకులు నల్లమాస వెంకటేశ్వర్లు, తుమ్మల నగేష్, ఎరుపుల శివ, గుల్లని తిరుమలేష్, గాయపాక వృద్వి, వంతు సన్నీ, నాగు వినోద్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



## పేదలకు ఉచిత విద్య వైద్యం ఉపాధి అందించాలి

*బీబీనగర్ నవంబర్ 20 (ప్రభాతవార్త):*

నిరుపేదలైన బిసి,ఎస్సి,ఎస్టిలకు ఉచిత విద్య, వైద్యం, ఉపాధి, ఇల్లు, భూమి ప్రజలకు అందించాలని కోరుతూ ధర్మ సమాజ్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో బుధవారం తహసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అం దజేశారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ మహేష్ మాట్లాడుతూ ప్రజ లందరికీ కేజీ నుంచి పీజీ వరకు నాణ్యమైన ఉచిత విద్యను వైద్యాన్ని అందించి సంపూర్ణ ఆరోగ్యాన్ని ప్రసాదించి ప్రాణాలను కాపాడాలని, ప్రతి గ్రామంలో ఆధునిక హాస్పిటల్ నిర్మించాలని కోరారు. ఉపాధిని అందించి చేతినిండా గౌరవప్రదమైన పనిని కల్పించాలని తెలిపారు. అర్హులైన వారందరికీ సాగునీటి సౌకర్యంతో ఒక ఎకరం వ్యవసాయ భూమిని ఇవ్వాలని, అర్హులైన వారందరికీ 200 గజాల స్థలంలో నాలుగు గదులు ఇళ్లను నిర్మించి ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ మండల నాయకులు శ్రీకాంత్, హరిబాబు,నరేష్, శివప్రసాద్ పాల్గొన్నారు.



## కెసిఆర్ మొక్క కాదు మహావృక్షం.

*మోత్కూర్ నవంబరు 20 (ప్రభాతవార్త).*

వరంగల్లో జరిగిన బహిరంగ సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కెసిఆర్ పై వ్యాఖ్యలు చేయడం నీతి మాలిన పని అని మోత్కూరు పట్టణ టిఆర్ఎస్ అధ్యక్షుడు జంగ శ్రీను అన్నారు బుధవారం మోత్కూర్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో తెలంగాణ సాధనకై ఎన్నో ఉద్యమాలు చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన జాతిపిత కెసిఆర్ అని కెసిఆర్ సాధించిన తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి అయ్యే అవకాశం రేవంత్ రెడ్డికి లభిస్తే అవకాశాన్ని పుచ్చుకున్న రేవంత్ రెడ్డి కెసిఆర్ పై విమర్శలు చేయడం సిగ్గుమాలిన పని అని అన్నారు 6 గ్యారంటీల పేర ప్రజలు నమ్మించి అధికారంలోకి వచ్చి కనీసం రైతు బంధు కూడా ఇవ్వలేని కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని సాధించిన వ్యక్తిని విమర్శించడం ఎంతవరకు సమంజసం అని అన్నారు ముఖ్యమంత్రి పదవిపై గ్యారెంటీ లేని రేవంత్ రెడ్డి కెసిఆర్ ని విమర్శించడం కెసిఆర్ ను పీకేస్తామని అనడం పనికిరాని మాటలు మాట్లాడడం సమంజసం కాదని అన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా నాయకులు మర్రి అనిల్ కుమార్, సింగిల్విండో డైరెక్టర్ పురుగుల మల్లయ్య, జిల్లా యువజన నాయకులు కూరెల్ల పరమేశ్, మోరిగాల శ్రీను, అన్నందాసు విద్యా సాగర్, పురుగుల రమేష్, బందేల శ్రీను,నల్ల పక్కీరు తదితరులు పాల్గొన్నారు



## నిరుపేద కుటుంబానికి సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన పైల సోమిరెడ్డి.

*మోత్కూర్ నవంబర్ 20 (ప్రభాతవార్త).*

మోత్కూర్ మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన నిలిగొండ సైదులు అనారోగ్య కారణంగా ఆసుపత్రిలో చేరి సీఎంఆర్ఎఫ్ కింద ఆర్థిక సాయం కోరుతూ యువజన కాంగ్రెస్ నాయకులు కారు పోతుల వెంకన్నను ఆశ్రయించారు తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ ఆలేరు ఎమ్మెల్యే బీరు అయిలయ్య సహకారంతో పొందిన చెక్కును మాజీ మండలాధ్యక్షుడు జిల్లా కాంగ్రెస్ నాయకుడు పైల సోమిరెడ్డి బుధవారం బాధిత కుటుంబానికి అందజేశారు కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొత్తపల్లి వెంకటేశ్వర్లు మండల కాంగ్రెస్ నాయకులు లింగాల జైపాల్ రెడ్డి, కౌన్సిలర్ పురుగుల వెంకన్న, వీతీది విభాగం మండల అధ్యక్షుడు కారుపోతుల శ్రీనివాస్, మండల కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు ముద్దం జయశ్రీ దేవరపల్లి రంగా రెడ్డి లీడీ. సమీర్,గడ్డం లక్ష్మయ్య, మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మెంట నగేష్, కొల రాములు, చిర్రాబోయిన కొమురయ్య, గొలుసులు దుర్గయ్య,గణగాని నర్సింహ, బీసు రాహుల్, నిలిగొండ శేఖర్, మసూరం వెంకన్న,శీరీ. అనీఫ్, అన్నెపు నర్సింహ, గొలుసుల నర్సింహ, పేరంబదుర్ సునీల్, వల్లెపు వెంకటేష్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా హజరత్ లాల్ షావలి బాబా దర్గా గంధం ఊరేగింపు

### ఊరేగింపులో పాల్గొన్న హైకోర్టు అడ్వకేట్ యూసుఫ్ జాన్

*భువనగిరి రూరల్ నవంబర్ 20 (ప్రభాతవార్త :*

భువనగిరి పట్టణంలోని హజరత్ లాల్ షా వలి బాబా రహమతుల్లా అలై దర్గా గంధం ఊరేగింపు,ముతవల్లి దర్గా సేవకులు ఎండీ ఇంతియాజ్ అహ్మద్ ఎండీ ఇస్తియాక్ అహ్మద్ ఆధ్వర్యంలో,స్థానిక ఇస్లాంపూర మసీద్ నుండి భక్తి శ్రద్ధలతో, ఫకీర్ ల విన్యాసాల నడుమ దప్పు చప్పు ళ్లతో ప్రారంభమై, కల్మ నాతే షరీఫ్ పఠిస్తు సమద్ చౌరస్తా వద్ద ఉన్న దర్గా వరకు కొనసాగింది.అనంతరం దర్గా పై పూలచాదర్ సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు,గ్రంథాలయం చైర్మన్ అవేస్ రహేమాన్ చిస్తీ,మెడికల్ హెల్త్,అండ్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్,యాదాద్రి భువనగిరి,జిల్లా అధ్యక్షులు అహ్మద్ జమాల్ షరీఫ్ ఫారూఖి సయ్యద్ రఫీఖ్, కామ్రాన్,హుస్సేన్ రెయ్యాన్, ముఖ్తార్, రిదా,మరియం కాపిరా,తదితరులు పాల్గొన్నారు.



## అయ్యప్పస్వామి ఆలయంలో మహాఅన్నదాన ప్రసాద వితరణ ప్రారంభం

### -మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్ఆర్

*మిర్యాలగూడ, నవంబర్ 20 (ప్రభాతవార్త*

మిర్యాలగూడ పట్టణంలోని అశోక్నగర్లో గల అయ్యప్పస్వామి దేవాలయంలో అయ్యప్ప మాలధారణ స్వాములకు బుధవారం మిల్లర్స్ గుడిపాటినవీన్(బ్రదర్స్), బండారు కుశలయ్యల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహా అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమాన్ని మిర్యాలగూడ ఎమ్మెల్యే



బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్)ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాతలు ధార్మిక, ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలలో పాలుపంచుకొని సేవలు చేయడం అభినందనీ యమ న్నారు.నియోజకవర్గ వ్యాప్తంగా అయ్యప్ప మాలదారణ స్వాములకు ఉచిత మహా అన్నదాన ప్రసాత వితరణ కార్యక్రమాన్ని స్వాముల సౌకర్యార్థం కొనసాగిం చాలన్నారు. అందుకు తనవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు స్కైలాబ్నాయక్,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూలక వేణుగోపాల్రెడ్డి, గాయం ఉపేందర్రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు, కౌన్సిలర్లుముదిరెడ్డి నర్సిరెడ్డి, దేశిడి శేఖర్రెడ్డి, రవినాయక్, నాగలక్ష్మి, పందిరి అనిత, 25వ వార్డు ఇంచార్జి గోదాల జానకిరామ్రెడ్డి, ముక్కపాటి వెంకటేశ్వర్రావు,నాయకులు చల్లా వెంకన్నయాదవ్, ఉబ్బపల్లి కాశయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇష్టారాజ్యంగా మట్టి త్రవ్వకాలు

### మనకెందుకులే అన్నట్లుగా అధికారులు

*నిడమనూర్ నవంబర్ 20 (ప్రభాతవార్త*

నిడమనూరు మండలంలో అనుమతులు లేకుండా అక్రమంగా మట్టి తవ్వకాలు జోరుగా సాగుతున్నాయి. అక్రమార్కులు సహజ వనరులను దోచుకుంటూ సొమ్ము చేసుకుంటున్నారు. నియంత్రించాల్సిన అధికారులు తమకేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నట్లు విమర్శలు వస్తున్నాయి. జెసిబి యంత్రాల యజమానులు కొందరు మట్టి వ్యాపారులుగా మారి ప్రభుత్వ, ప్రైవేటు భూముల్లో యదేచ్ఛగా తవ్వకాలు చేస్తూ ట్రాక్టర్లు, టిప్పర్ల ద్వారా తరలిస్తూ కోట్లలో సొమ్ము చేసుకుంటున్నారు. నిబంధనలకు విరుద్ధంగా అక్రమార్కులు రేయింబవళ్ళు మట్టిని తరలిస్తున్న సంబంధిత అధికారులు మనకెందుకులే అన్నట్లుగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎవరైనా అధికారుల దృష్టికి తీసుకెళ్తే అధికారులు రావ డంతో తరలింపులు నిలిపివేస్తూ తిరిగి కొనసాగిస్తున్నారని... నియంత్రించాల్సిన అధికారులు రాజకీయ నాయకుల ప్రభావంతో చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు దృష్టి సారించి అక్రమ మట్టి దందాలను నియంత్రించి సహజ వనరులను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.





# పదవ తరగతి పరీక్షల్లో నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలి....

## ఉపాధ్యాయులందరు కృషి చేయాలి....

## వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక క్లాసులు నిర్వహించాలి..

## .విద్యార్థులకి నాణ్యమైన భోజనం అందించాలి..

## .జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ .

*సూర్యాపేట నవంబర్ 20 ప్రభాతవార్త:*

జిల్లాలో రాబోయే పదవ తరగతి వార్షిక పరీక్షలలో జిల్లాలోని ప్రతి స్కూళ్ళో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరం లో జిల్లా విద్యా శాఖ అధికారి అశోక్ తో కలిసి కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ జిల్లాలోని ఎంఈఓ లతో ,కేజీబివి అలాగే మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్స్, హెడ్ మాస్టర్ లతో రాబోయే పదవ తరగతి వార్షిక పరీక్షలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాబోవు పదవ తరగతి పరీక్షలలో ప్రతి పాఠశాలలో విద్యార్థులు నూటికి నూరు శాతం ఉత్తిర్ణత తో పాటు ప్రతి విద్యార్థి కనీసం 70 శాతం మార్కులు సాధించెందుకు అధికారులు కృషి చేయాలని,అందుకుగాను ప్రతి రోజు ఉదయం,సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహించాలని సూచించారు. డిసెంబర్ చివరి నాటికి సిలబస్ పూర్తి చేయాలని ప్రాక్టికల్ టెస్టులు వారానికి ఒక రోజు నిర్వహించాలని, ప్రీ ఫైనల్ ఎగ్జామ్స్ నాటికి ప్రతి విద్యార్థి 70 మార్కులతో ఉత్తీర్ణత దృష్టి పెట్టాలని, స్కూలుకి రాని విద్యార్థులను గుర్తించి వారిని స్కూలుకి రప్పించే విధంగా హెడ్మస్టర్లు చర్యలు తీసుకోవాలని, విద్యార్థుల హ్యాండ్ రైటింగ్ మెరుగుపరచుకోవడానికి కృషి చేయాలని, చదువులో వెనుకబడిన విద్యార్థులకు కౌన్సిలింగ్ ఇస్తు ప్రత్యేక శ్రద్ద తీసుకోవాలని,202425 విద్యా సంవత్సరానికి పదవ తరగతిలో 100 ఉత్తీర్ణత సాధించాలని ఆదేశించారు.మధ్యాహ్నం భోజనం నాణ్యత పాటించే విధంగా చూసుకోవాలని, ఉపాధ్యాయులకు మోటివేషన్ స్పీకర్ ద్వారా మోటివేషన్ తరగతులు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారి పద్మజ, షెడ్యూల్ కులాల సంక్షేమ శాఖ అధికారి లత, మైనార్టీ సంక్షేమ అధికారి జగదీశ్వర్ రెడ్డి, జిల్లా కామన్ ఎగ్జామ్ బోర్డు సెక్రటరీ కళారాణి, క్వాలిటీ కోఆర్డినేటర్స్ శ్రావణ్ కుమార్, జనార్ధన్ లు, ఎంఈఓ లు, కాంప్లెక్స్ హెడ్మాస్టర్లు, హై స్కూల్ హెడ్మాస్టర్లు, కేజీవిబి మోడల్ స్కూల్స్ ప్రిన్సిపల్స్ తదితరులు పాల్గొన్నారు

సాధించే విధంగా సంబంధిత ప్రిన్సిపాల్ లు, హెడ్మాస్టర్లు, ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. ప్రీ ఫైనల్ పరీక్షలు ఫిబ్రవరి 28 వరకు పూర్తి చేయాలని, విద్యార్థులకు సబ్జెక్టులలో ఏమైనా ఇబ్బందులు ఉంటే ఉపాధ్యాయులు డీఈవో దృష్టికి తీసుకురావాలని అన్నారు. గణితం,ఇంగ్లీష్ సబ్జెక్టులపై ప్రత్యేక

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

## ...జిల్లా కలెక్టర్

## తేజస్ నందలాల్ పవార్...

*కోదాడ నవంబర్ 20 ప్రభాతవార్త*

ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ రైతులకు సూచించారు. బుధవారం కోదాడ పిఏసిఎస్ పరిధిలోని తమ్మర గ్రామ శివారులో ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి మాట్లాడారు. ఈ కేంద్రంలో ధాన్యం కొనుగోలు సక్రమంగా నిబంధన మేరకు నిర్వహిస్తున్నారన్నారు. రైతులు పంటను తీసుకుని వచ్చి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఆరబెట్టుకుని మంచిగా సహకరిస్తున్నారని అన్నారు. జిల్లావ్యాప్తంగా 60 వేల మెట్రిక్ టన్నులకు పైగా ధాన్యం కొనుగోలు చేసామన్నారు. రైతులకు సంబంధిత నగదును వారి బ్యాంకులలో జమ చేయడం జరుగుతుందన్నారు. తాసిల్దార్ ,ఎంపీడీవో మండల వ్యవసాయ అధికారిని, పోలీసులు, ఐకెపి సెంటర్ ఉంటే ఏపీఎం, లేక పిఏసిఎస్ ఉంటే వాటికి సంబంధించిన వారితో కలిపి ఒక మండల కమిటీని ఏర్పాటు చేసుకోవాలన్నారు. సదరు కమిటీ సభ్యులు మండలంలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని వారికి ముందస్తు ఆదేశాలు ఉన్నాయి అన్నారు. జిల్లాలో కూడా సంబంధించిన అధికారులతో ప్రతిరోజు వీడియో కాన్ఫరెన్స్ గాని, టెలి కాన్ఫరెన్స్ గాని తీసుకుని ఆ



మండలంలో ధాన్యం కొనుగోలు సజావుగా సాగే విధంగా చూడాలన్నారు. ధాన్యం కొనుగోలు సజావుగా సాగడం కోసం అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. కొంతమంది రైతులు తొందరపడి ముందుగానే కోతలు కోస్తున్నారని అన్నారు. పంట సజావుగా కోతకు వచ్చినప్పుడే కోయాలని సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రంలో ధాన్యం ఆరబోసుకోవడానికి స్థలం సరిపోడం లేదని ఎక్కడ ఆరబోసుకోవాలో అర్థం కాని పరిస్థితి ఉందని కలెక్టర్ దృష్టికి తీసుకుని వెళ్లగా స్పందించిన కలెక్టర్ సమస్య పరిష్కరిస్తామని మరికొన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలను కూడా ఏర్పాటు చేసుకోవచ్చని తెలిపారు. అనంతరం పిఏసిఎస్ సిబ్బందిని ట్రక్ షీట్ల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం చిమిర్యాల పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ముందుగా మండల పరిధిలోని అల్వాల్ పురం గ్రామంలో ఉన్న వెంచర్ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సూర్యనారాయణ, తహసిల్దార్ వాజోలి పిఏసిఎస్ చైర్మన్లు ఒరుగంటి శ్రీనివాస్ రెడ్డి, కొత్త రఘుపతి, ఏఓ రజని, సిఈఓ లు కృష్ణ, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# బొప్పారం గ్రామంలోని మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాలను అకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ ఇలా త్రిపాఠి

## సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేసిన కలెక్టర్

*కేతేపల్లి, నవంబర్ 20, ప్రభాతవార్త:*

కేతేపల్లి మండలంలోని బొప్పారం గ్రామ పరిధిలో మూసి ప్రాజెక్టు సమీపంలో గల మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాలను బుధవారం కలెక్టర్ అకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కేతేపల్లి మండలం బొప్పారం మహాత్మజ్యోతిబాపూలే రెసిడెన్షియల్ పాఠశాల ప్రిన్సిపల్‌ను, సిబ్బందిని ఆదేశించారు. బొప్పారం మహాత్మ జ్యోతిబాపూలే రెసిడెన్షియల్ పాఠశాలలో అవసరమైన మౌలిక వసతులను వెంటనే కల్పించాలని సంబంధిత రీజనల్ కోఆర్డినేటర్‌ను పాఠశాల ప్రిన్సిపాల్‌ను ఆదేశించారు. బుధవారం ఆమె బొప్పారం మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాలను అకస్మికంగా తనిఖీ చేశారు. పాములు, వీధి కుక్కల పట్ల విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలన్నారు. పాఠశాల పరిసరాలు అపరిశుభ్రంగా ఉండడం, పిచ్చి మొక్కలు కనిపించడంతో ఆమె ప్రిన్సిపల్, సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే పాఠశాలల పరిసరాలు శుభ్ర చేయించాలని అంతేకాక పాఠశాల పరిసరాలు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, లేనట్లయితే పారిశుద్ధ్య కార్మికులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విద్యార్థులు ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాల ప్రహరి నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించాలని ఆదేశించారు. పాఠశాలలో అవసరమైన మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడి పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. అంతేకాక పలు అంశాలపై ప్రశ్నలు అడిగి వారితో సమాధానలు రాబట్టారు. వీరితో పాటు తహశీల్దార్ మధుసూదన్‌రెడ్డి తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.





# సర్వేలో సేకరించిన డేటాను అత్యంత గోప్యంగా ఉంచా లి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

*నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త*

నవంబర్ 20 బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఉదయా దిత్య భవన్లో సమగ్ర కుటుంబ సర్వే వివరాల నమోదుకై నియమించిన డేటా ఎంట్రీ ఆపరేటర్లకు ఇచ్చిన శిక్షణ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. డేటా ఎంట్రీ ఆపరేటర్లు సర్వే వివరాలను పూర్తి గోప్య ం గా ఉంచాలని, ఒకవేళ ఎవరైనా వివరాలు బయటకు వెల్లడి చేసినా, దుర్వినియోగం చేసినా సీఆర్ పి సి చట్టం ప్రకారం చర్యలు తీసుకు ంటామని హెచ్చరించారు. జిల్లాలో సమగ్ర కుటుంబ సర్వేను విజయ వంతంగా నిర్వహించడం జరిగిందని, అదేవిధంగా డేటా ఎంట్రీ సైతం పూర్తి చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు.డేటాను ఇతరులతో పంచుకోకూడదని, డేటాలోని వివరాలు పూర్తి స్థాయిలో భద్రంగా నిక్షిప్తం చేయాలని అన్నారు. సిపిఓ వెంకటేశ్వర్లు, ఈడీఎం దుర్గాప్రసాద్ ,తది తరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.



